
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 10, డిసెంబర్ 2024 16 పేజీలు





16లో...

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు



## ఆశలన్నీ అసెంబ్లీ సెషన్‌పైనే..

-ఏడాదిగా నిలిచిన జీవాల పంపిణీ
-లబ్ధిదారులకు తప్పని యేండ్ల నిరీక్షణ
-మల్లగుల్లాలు పడుతున్న గొల్లకురుమలు
-కలెక్టర్ ఖాతాలోనే మూలుగుతున్న నిధులు
-స్పష్టత ఇవ్వని అధికారులు
-విసిగి వేసారి డబ్బులు వాపస్ తీసుకుంటున్న లబ్ధిదారులు

వివరాలు 2లో..

గుండాల, ప్రభాతవార్త :
కటిక పేదరికంలో మగ్గుతున్న గొల్లకురుమలకు చేయూత అందించి ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన జీవాల పంపిణీ కార్యక్రమానికి మంగళం పాడినట్లే కనిపిస్తుంది. యేడేండ్లుగా అనేకమంది లబ్ధిదారులు జీవాల మంజూరు కోసం చేస్తున్న నిరీక్షణలకే పరిమితం అయ్యాయి. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 20, 2017న కొండపాకలో అప్పటి సీఎం కేసీఆర్ చేతులమీదుగా ఈ పథకానికి అంకురార్పణ చేశారు. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో



## వివరాల నమోదు.. ప్రారంభం

యాప్ ద్వారా లబ్ధిదారుల గుర్తింపు



ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 42 వేల ఇందిరమ్మ గృహాలు
ఈ నెలాఖరులోపు దరఖాస్తుల పరిశీలన పూర్తికి చర్యలు
నియోజకవర్గానికి 3500 గృహాల కేటాయింపు

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** ఎట్టకేలకు ఇందిరమ్మ గృహాల దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేశారు. కొద్దిరోజులుగా ఇందిరమ్మ గృహాల కేటాయింపు పై ప్రభుత్వము దృష్టిసారించింది. ప్రతిపక్ష పార్టీల నాయకులు, దరఖాస్తుదారుల నుండి ఒత్తిడి రావడంతో ఇళ్ల కేటాయింపు తప్పడం లేదు. ఒక్కొక్క నియోజకవర్గానికి ముందుగా 3,500 గృహాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రజాపాలనలో, ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో గృహాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. రోజురోజుకు దరఖాస్తులు పెరుగుతున్నాయి. తెల్ల కార్డు కలిగిన వారంతా దరఖాస్తులు చేసుకున్నారు. కొద్దిరోజులుగా గృహాల కోసం ఎదురు చూస్తున్నారు.

2 లో..



2లో...

## ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త
డిసెంబర్ 9

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై సోమవారం ఆమె సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, నల్గొండ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల ,60 వేల, 205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 71626, మొత్తం 4,31,831 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్పెక్షన్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి, వార్డ్ అధికారులు లేనిచోట టీఎ లేదా ఇతర నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించాలని చెప్పారు.

## ఈ మలుపులు యమపురికి.. పిలుపులు



గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
అడ్రస్సు లేని ప్రమాద సూచిక బోర్డులు

నిర్లక్ష్య ధోరణిలో అధికారులు

**భువనగిరి, ప్రభాతవార్త :** నిత్యం యమగండంగా మారిన మూలములుపుల వద్ద ప్రమాద సూచికలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుంది. ఫలితంగా నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. నిత్యం యాదాద్రి భువనగిరి జిల్లాలో మూలమలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అనేక మంది మృత్యువాత పడుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూసే దాఖలాలు లేవు. ఈ మూల మలుపులు యమపూరికి మలుపుగా మారుతున్నా... ప్రమాదసూచికలు మాత్రం ఏర్పాడడం లేదు.

వివరాలు 2లో..





# వివరాల నమోదు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు, నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. 12 నియోజకవర్గాలకు 42 వేల ఇద్దరమ్మ గృహాలు కేటాయించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక లో పారదర్శకత పాటించేందుకుగాను ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఇందుకుగాను మొబైల్ యాప్ ను ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాప్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. సదరు యాప్ లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల వివరాలను పొందుపరిచేందుకు కార్యదర్శులు సిద్ధమయ్యారు. యాప్ లో అడిగిన వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గానికి 3500 గృహాలు కేటాయించగా గ్రామానికి 25 నుండి 30 వరకు గృహాలు కేటాయించే అవకాశం కనిపిస్తుంది. అర్హులు ఎక్కువమంది ఉన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారంతా దరఖాస్తులు చేసుకోవడంతో మొదటి విడత లో అందరికీ గృహాలు వస్తాయనుకోవటం జరగని పని. దశలవారీగా గృహాలు మంజూరు చేస్తేనే దరఖాస్తుదారులందరికీ న్యాయం జరుగుతుంది. పంచాయతీ కార్యదర్శులు కూడా దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసేందుకు ఆసక్తి చూపటం లేదు. గ్రామాల్లో దరఖాస్తుదారుల నుండి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందిరమ్మ గృహము మంజూరు కాకపోతే కార్యదర్శులు బాధ్యులుగా చూపించి విమర్శలు గుప్పించే అవకాశం ఉంది. దీంతో కార్యదర్శులు కూడా దరఖాస్తుల పరిశీలనకు యాప్ లో వివరాల నమోదుకు వెనకంజ వేస్తున్నారు. అధికారులు మాత్రం ఈ నెల ఆఖరి వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు సోమవారము అధికారులతో సమావేశం నిర్వహించి ఈ నెలాఖరు నాటికి దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. వాస్తవాలను యాప్ లో రూపొందించాలన్నారు. తొలి విడతలో స్వంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వము అందించనుంది. మహిళల పేరు మీద ఈ పైకము మంజూరు చేస్తారు. ముందుగా దళితులు, గిరిజనులు, పేదలు, వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్లను కేటాయించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వము మూడు గృహాల ఆకృతులను రూపొందించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. మున్సిపాలిటీలలో వార్డు అధికారి, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను గుర్తించనున్నారు. సూర్యాపేట జిల్లాలో రూరల్ ఏరియా నుండి 2,50,684 దరఖాస్తులు, అర్బన్ ప్రాంతం నుండి 58,378 దరఖాస్తులు మొత్తంగా 3,09,068 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 14 వేల గృహాలు, నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో 21 వేల, యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో 7 వేల ఇందిరమ్మ గృహాలను మొదటి విడతగా కేటాయించారు. దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి లబ్ధిదారులను ఎంపిక చేసిన అనంతరము ఇళ్లను మంజూరు చేయనున్నారు. ఈ మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను కూడా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గృహాల కేటాయింపులో ఇందిరమ్మ కమిటీల సభ్యులు కూడా ప్రధాన పాత్ర పోషించనున్నారు. దరఖాస్తుల పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు అంతగా ఆసక్తి చూపకపోయినప్పటికీ కలెక్టర్ల ఆదేశాల మేరకు వివరాలను యాప్ లో నమోదు చేయక తప్పదం లేదు.

# ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలోని 844 గ్రామపంచాయతీలు, 182 వార్డు పరిధిలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోపు పూర్తిచేయాలని చెప్పారు.ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని, ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పరిశీలించవచ్చని తెలిపారు. దరఖాస్తుదారు బిపిఎల్ వర్గం , ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం,చిరునామా, అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించటలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సి ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి , ఈ డి ఎం దుర్గా రావ్, ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఒలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, సర్వేయర్లు, తదితరులు హాజరయ్యారు.

# ఆశలన్నీ అసెంబ్లీ సెషన్‌పైనే ...

(మొదటి పేజీ తరువాయి..)

మూడు అడుగులు ముందుకు ఆరు వెనకకు అన్న చందంగా మారింది. దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి వేలాది రూపాయలను జీవాల మంజూరు యూనిట్ల కోసం లబ్ధిదారుల కాంట్రీబ్యూషన్ పేరున డీడీలు చెల్లించి యేదాది గడిచిపోతున్నా పథకం అమలుపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వలేని నిస్సాహయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. విసిగివేసారి యాదాద్రి భువనగిరి జిల్లాలో జీవాల మంజూరు కోసం డీడీలు చెల్లించిన 342 మంది లబ్ధిదారుల్లో సుమారుగా 280 మంది లబ్ధిదారులు చెల్లించిన డబ్బులను వాపస్సు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నా అటు ప్రభుత్వం నుంచి, ఇటు అధికారుల నుంచి స్పష్టత కరువైంది. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక్కొక్క లబ్ధిదారుడు కాంట్రీబ్యూషన్ నిధుల కింద రూ.43,750 చొప్పున రూ.1,49,62,500లను డీడీల రూపకంగా చెల్లించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ డబ్బులు చెల్లించిన గొల్ల కురుమల సంక్షేమానికి అనేక ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన జీవాల పంపిణీపై స్పష్టత కరువు అవ్వడంతో ఏ వృత్తిపై ఆధారపడ్డ గొల్ల, కురుమ కుటుంబాలు మళ్ళగుల్లాలు పడుతున్నాయి. వాస్తవంగా జిల్లాలో 34,045 మంది లబ్ధిదారులు ఈ వృత్తిపై ఆధారపడి జీవనం గడుపుతున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం గుర్తించి మొదటి విడత 18,655 మంది లబ్ధిదారులకు జీవాల పంపిణీకి పచ్చ జెండా ఊపింది. మళీ విడతలో 13,390 మంది లబ్ధిదారులకు జీవాలు పంపిణీ చేయాలని కసరత్తులు చేసినప్పటికీ జిల్లాలో 3132 మంది లబ్ధిదారులు, 43,760ల చొప్పున లబ్ధిదారుల కంట్రీబ్యూషన్ కింద డీడీల రూపేణా చెల్లించారు. ఇందులో కేవలం 2990 మంది లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకోవడంతో మిగిలిన 342 మంది లబ్ధిదారులు ఏడాది క్రితం డీడీలు చెల్లించిన గొర్రెల పంపిణీ పథకంపై స్పష్టత కరువు అవ్వడంతో సుమారుగా 340 మంది లబ్ధిదారులు విసిగి వేసారి చెల్లించిన డీడీ డబ్బులు వాపస్సు తీసుకుంటున్న ప్రభుత్వం నుంచి కనికరం కరువైంది. సోమవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశంలో అయినా జీవాల పంపిణీపై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభిస్తుందని గొల్ల కురుమల కుటుంబాలు గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నారు. తమ కుటుంబాలు నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో జీవాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం తిరిగి పునరుద్దరించేలా గళం విప్పుతారని జీవాల కాపరులు ఆశగా ఎదురుచూస్తున్న హామీలు ఏ మేరకు సఫలీకృతం అవుతాయో వేచిచూడాల్సిందే.

# ఈ మూలమలుపులు యమపూరికి పిలుపులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా జిల్లా పరిధిలోని మోత్కూరు మండల కేంద్రం నుంచి పనకబండ మీదుగా నర్సాపురం వెళ్లే రోడ్డు, మోత్కూరు నుంచి వయా పాతిమట్ల మీదుగా తిరుమలగిరి క్రాస్ రోడ్డు వరకు, మోత్కూరు నుంచి వయా అనాజిపురం మీదుగా అమ్మనబోలు వెళ్లే రోడ్డు, ఆత్మకూరు(ఎం) మండలం కపరాయపల్లి గ్రామం నుంచి వయా పారిపెల్లి మీదుగా వంగపల్లి వెళ్లే రోడ్డు, ఆత్మకూరు మండల కేంద్రం నుంచి వయా తిమ్మాపురం మీదుగా అరూర్ వెళ్లే రోడ్డు, మోటకొండూరు మండలం కాటపల్లి నుంచి వయా పులిగిల్ల మీదుగా పెనుగొండ పోయే రోడ్డు, రామన్నపేట మండలకేంద్రం నుంచి వయా ఎన్నారం మీదుగా అమ్మన్నవోలు వెళ్ళే రోడ్డు, గుండాల మండలంలోని మాసానిపల్లి నుంచి వయా సీతారాంపురం క్రాస్‌రోడ్డు నుంచి మరివడగ వెళ్లే రోడ్డు, గుండాల మండలకేంద్రం నుంచి వయా నూనెగూడెం మీద నుంచి సూర్యాపేట, జనగామ ఎక్స్ రోడ్డు, గుండాల మండల కేంద్రం నుంచి వయా తుర్కలాపాపురం మీదుగా దేవరప్పుల వెళ్లే రోడ్డు నిత్యం మూలమలుపులు ఉండడంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. విలువైన నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్న ప్రమాద సూచికలను ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తు న్నారు. మోత్కూరు మండలం కేంద్రం వయా పనకబండ మీదుగా నర్సాపురం వెళ్ళే రోడ్డు సుమారుగా 20 మూలమలుపులు ఉండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ప్రయాణికులు వాహనాలు నడపాల్సిన దుస్థితి నెలకొంది.

ఇదే పరిస్థితి యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, రాజాపేట, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాల పరిధిలోని ప్రధాన రోడ్లల్లో ఉన్న మూలమలుపుల వద్ద కూడా ప్రమాద సూచికలు లేకపోవడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు గురవుతున్నాయి. రాష్ట్ర రాజధాని నుంచి వయా భూదాన్‌పోచంపల్లి నుంచి విజయవాడకు వెళ్ళే జాతీయ రహదారిలో సైతం ప్రమాదాలు తలెత్తే ప్రదేశాలలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి.

ఇందుకు నిలువెత్తు నిదర్శనం భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఐదుగురు యువకుల నిండు ప్రాణాలు గాలిలో కలవడమే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం ప్రాణగండంగా మారిన మూలములుపులను సరిచేయడంతో పాటు ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి ఏ మేరకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా చొరవ చూపుతారో వేచిచూడాల్సిందే.

# విద్యార్థులంతా ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్ఐ పరమేష్**

మేళ్లచెరువు డిసెంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం సైబర్ నేరాలు, మత్తు మందు, గంజాయి, గుట్కా నివారణల గురించి కళా బృందం వారిచే నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రారంభ సభలో ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ విద్యార్థులంతా ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ సారథ్యంలో సైబర్ నేరాలు, గంజాయి, గుట్కాలను అరికట్టేందుకు పటిష్టంగా, శ్రద్ధగా పని చేస్తున్నామని అన్నారు. సైబర్ మోసగాళ్ళ పట్ల అనేక రకాల జాగ్రత్తలు వహించాలని కోరారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటిపి వివరాలను ఇతరులకు తెలపవద్దని అన్నారు. మెసేజ్‌లలో వచ్చేబ్లూ లింక్‌లను అనుసరించి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని అన్నారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930కు ఫోన్ చేయాలని, వేధింపులకు గురైతే వెంట నే 100కు ఫోన్ చేయాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, హెల్మెట్ ధరించాలని అన్నారు. సైబర్ నేరాలు, గంజాయి, గుట్కా, మ త్తు మందులు పూర్తి స్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. విద్యార్థులంతా చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణగా, శ్రద్ధగా చదువు కొని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంల్లో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత, గోపి, మధుకర్‌రెడ్డి, ఎల్లయ్య, గోవయ్య, కృష్ణచారి, నాగార్జునతోపాటు పో లీసులు, కళాబృందం సభ్యులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జిపి కార్యదర్శులకు న్యాయం చేయాలి

మేళ్లచెరువు డిసెంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల, గ్రామ పంచాయితీల కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీకు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయితీల కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. ప్రొబేషన్ పిరియడ్ నుంచి సర్వీస్‌కు పరిగణించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సర్వేలలో కార్యదర్శుల ఇబ్బందులను గుర్తించాలని, రాజకీయ ఒత్తిళ్ళ లేకుండా చూడాలని, సెలవు రోజుల్లో బాధ్యతల భారం లేకుండా చూడాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోహిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్ర బాబు, బాణోతు సునిత, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్‌కుమార్, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

**- ఎంఈవో వెంకటరెడ్డి**

మేళ్లచెరువు డిసెంబర్ 9 ప్రభాతవార్త

స్థానిక మండల విద్యా కార్యాలయంలో సోమవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఎమ్ఎల్ఎస్ ప్రకారం శ్రద్ధగా భోజనం చేయాలని అన్నారు. విద్యార్థులందరికీ అపార్ ఐడి ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధ్యాయులంతా సమయ పాలన పాటించాలని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ఉపేందర్, బాలు, వెంకటేశ్వర్లు, మురళీకుమారి, మదనాచారి, నర్సింహారావు, కోటేశ్వరరావు, తస్లీమ్, రామకోటేశ్వరరావు, శ్రీధర్, నాగేశ్వరరావు, వీరస్వామి, రమేష్, అనిల్‌కుమార్, హరిత, సుధాకర్, రమేష్, శ్రీను, దస్తగిరితోపాటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దండుమల్కాపురంలో రోడ్డు ప్రమాదం

ఆగివున్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసి బస్సు- డ్రైవర్ మృతి..

ఒకరికి తీవ్ర గాయాలు, 10 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు





**చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ డిపోకు చెందిన టిఎస్ 07 జెడ్ 4025 డిలెక్స్ బస్సు చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన డ్రైవర్ సలీం(45) నల ్లగండ నుంచి హైద్రాబాద్‌కు వెళ్తుంది. మల్కాపురం లోని ఆంథోల్ మైసమ్మ ఆలయం సమీపంలోకి రాగానే అదే సమయంలో ఇందన సమస్యతో రోడ్డుపై నిల్చిపోయింది. ఈ విషయాన్ని గమనించిన బస్సు డ్రైవర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో బస్సు ముందు బాగం పూర్తిగా ధ్వంసమై డ్రైవర్ సలీం సీటులోనే క్యాబిన్‌లో ఇనుకుని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయిణిస్తున్న మరో ప్రయాణికుడికి తీవ్ర గాయాలు కాగా మరో పది మందికి స ్వల్ప గాయాలకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణిస్తు న్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు క్యాబిన్‌లో ఇరుక్కపోయిన డ్రైవర్ మృతదేహాన్ని యంత్రాల సహాయంతో బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మర్చురీకి తరలించగా, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు

# గంజాయి పట్టివేత

నిందితుల అరెస్ట్



**మోతె డిసెంబర్9 ప్రభాతవార్త.** .గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన ఘటన మండలంలోని మామిల్లగూడెం టోల్ ప్లాజా ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుభాష్ హంతల , ఖమ్మం జిల్లాకు చెందిన బత్తుల విరాట్ ,బత్తుల హరీష్, షేక్ హుస్సేన్ లు నలుగురు కలిసి గంజాయిని స్కూటీ లో పెట్టుకొని రెండు బైకు లపై ఖమ్మం నుండి బయలుదేరి మామిళ్ళగూడెం టోల్ ప్లాజా వద్దకు వచ్చి, మోతె మండల కేంద్రానికి చెందిన వెలుగు జయసింహా ,దోసపాటి కళ్యాణ్ పగడాల ఉదయ్ కుమార్ రెడ్డి, వెలుగు ఆనంద్, కొండా ఉదయ్ ను కలిశారు. విశ్వసనీయ సమాచారం మేరకు టోల్ ప్లాజా వద్ద ఉన్న మైదానంలో వారి నుండి 1.640 గ్రాముల గంజాయిని, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వీరిని అరెస్ట్ చేసి, రిమాండ్ చేశారు. గంజాయి, స్కూటీల విలువ సుమారుగా రూ. 7 లక్షల 70 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. వారిని చాకచక్యంగా పట్టుకోవడం తో ఎస్ఐ యాదవెందర్ రెడ్డి ని, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ వీరస్వామి రామ నరసయ్య, సుమన్, షరీఫ్ లను సీఐ రామకృష్ణారెడ్డి, ఉన్నతాధికారులు అభినందించారు. వీరితోపాటు ఆర్ఐలు మన్సూర్ అలీ ,నిర్మల తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి శూన్యమని విమర్శించడం సరికాదు



***హాలియా, ప్రభాతవార్తా, డిసెంబర్ 9:***

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించడం సరికాదని అభివృద్ధిపై మేమే చర్చకు సిద్ధమని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్ విమర్శించారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గెలిచిన సంవత్సరం లోనే ఎమ్మెల్యే కుందూరు జైవీర్ సుమారు 160 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని, తన సొంత ఖర్చులతో సైతం 70 లక్షల రూపాయలతో సాగర్ లో బ్రిడ్జి నిర్మాణం, 50 లక్షల రూపాయలతో దుప్పట్లో పంపిణి, సామాన్య కార్యకర్తలకు వైద్య పరంగా 40 లక్షల రూపాయలు అందించిన ఘనత వారిది అన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అక్కడ కేటాయించిన నిధులు అవసరం లేని దగ్గర ఏర్పాటు చేయడంతో అది ప్రజలకు నిష్ప్రయోజనం అన్నారు. ఉద్యోగస్తులను భయభ్రాంతుల గురి చేసే చరిత్ర మా నాయకులకు లేదని నిందలు మోపకుండా సాక్షాలతో నిరూపించాలన్నారు. తిరుమలగిరి (సాగర్) మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పోడు భూముల కోసం 8 వేల ఎకరాలను పట్టాలు అందించే కార్యక్రమాన్ని త్వరలోనే పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలి తప్ప అనవసరంగా నిందలు మోపడం సరికాదన్నారు. విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెడ్ల నరసింహ, నాయకులు సురభి హరిబాబు, కుమార్, శ్రీకాంత్, మహేష్, శేఖర్, నితిన్, ప్రకాష్ రెడ్డి , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్చినది సోనియా గాంధీనే

***హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 9:***

60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చినది సోనియా గాంధీనే అని అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్ లో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలుగా వ్యవహరించిన చరిత్ర సోనియా గాంధీ సృష్టించారన్నారు. రెండుసార్లు ప్రధానమంత్రి అవకాశం వచ్చినా కూడా ప్రధానమంత్రి పదవి చేపట్టకుండా తృణప్రాయంగా వదిలేసినటువంటి మహనీయురాలు కొని యాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, వైస్ చైర్మన్ గౌరవ సలహా దారుడు పిల్లి ఆంజనేయులు, అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి వెంకట్ రెడ్డి, గడ్డం రమణయ్య, కోట నాగిరెడ్డి, బాబు దిన్, భానుచందర్ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి,చెరుకుపల్లి ముత్యాలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెల్లి రంజిత్,వర్కాల మల్లారెడ్డి,గార్లపాటి గోవర్ధన్, మస్తాన్ రావు, ఆంజనేయులు, గౌస్, లింగాల మహేష్, దండెం రామ్ రెడ్డి, అనిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# బైక్ డిక్కీలో నుంచి నగదు చోరీ

***దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 09:***

అప్పుడే బ్యాంకులో నుంచి ఓ వ్యక్తి డ్రా చేసిన డబ్బులను గుర్తు తెలియని దుండగులు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దొంగిలించుకు పోయిన సంఘటన దేవరకొండ పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని తాటి కోల్ గ్రామానికి చెందిన మారుపాకుల నిరంజన్ పట్టణంలో యూనియన్ బ్యాంకు నుండి డ్రా చేసిన 3 లక్షల70 వేల రూపాయలను అతడి ద్విచక్ర వాహనంలోని డిక్కిలో ఉంచి పట్టణంలో స్థానిక కోర్టు ఎదురుగా ఎముకల డాక్టర్ వద్దకు వైద్యం చేయించుకోవడానికి వెళ్ళాడు. అతడిని పరిశీలించిన దొంగలు డిక్కిలోని నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడు నిరంజన్ తిరిగివచ్చి చూసే సరికి డబ్బులు కనిపించకపోవడంతో లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం,

# అక్రమ సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా దాడులు

...ధ్వంసం చేసిన బెల్లం పానకం

...సారాయి తయారీకి పాల్పడితే చట్టపరంగా శిక్షలు



**మర్రిగూడ,డిసెంబర్9,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో అక్రమ సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు సోమవారం ముమ్మరంగా దాడులు నిర్వహించారు.దేవుల తండా, రాగ్య తండా, భోజ్యతండ,రంగ తండా,భీమ్లా తండాలలో దాడులు నిర్వహించి 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా అక్రమ సారాయి తయారీలో భాగస్వాములైతే చట్టపరంగా శిక్షించ బడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ,ఒడూరు,నాంపల్లిప్రత్యేకబృందాలు పాల్గొన్నారు.

# సాగర్ డ్యాం ఆర్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన జి శ్రీనివాసరావు

ఘనంగా సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై రఘుబాబు ఏ ఎస్ఐ లు





**ప్రభాతవార్త నాగార్జునసాగర్ డిసెంబర్ . 9** నాగార్జునసాగర్ డ్యాం ఎస్పీఎఫ్ ఆర్ఐ గా జి.శ్రీనివాసరావు పదవి బాధ్యత లు చేపట్టారు, సోమవారం ఆర్.బి.ఐ నుంచి నాగార్జున సాగర్ ప్రధాన డ్యాం భద్రత విభాగం ఆర్ఐ గా జి శ్రీనివాసరావు పదవి బాధ్యతలు చేపట్టారు, సందర్భంగా పైలాన్ కాలనీ ఎస్పీఎఫ్ కార్యాలయంలో సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేశారు,ముందుగా ఎస్ఐ రఘుబాబు,పూల బుకే ఇచ్చి సాలువాతో సన్మానించారు,అనంతరం ఏ ఎస్ఐ లు,పుల్లయ్య మహమ్మద్, సాలువాతో సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాం భద్రతా విభాగంలో ఆర్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు,విధులలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్స్,కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో ఆధార్ కేంద్రం లేక అవస్థలు

**సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు**
**కొత్తగా ఆధార్ దరఖాస్తులు, మార్పులు, చేర్పులకు కోదాడ పట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి**
**వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్న ప్రజలు**






**అనంతగిరి డిసెంబర్ ౦౯ ప్రభాత వార్త:** మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నూతన మండలాలను తెలంగాణ ప్రభుత్వం 2016 లో ఏర్పాటు చేసింది.కాగా అనంతగిరి మండలాన్ని 19 గ్రామపంచాయతీలతో నూతనంగా మండలాన్ని ఏర్పాటు చేశారు.మండలం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ మండల కేంద్రానికి ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయనేలేదు. దీంతో మండలంలోని ప్రజలు నానా అవస్థలు పడు తున్నారు. గిరిజన తండాలతో కలిపి ఏర్పాటు చేసిన మండలం కావడంతో నిరక్షరాస్యులైన గిరిజన ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ప్రస్తుతం ప్రతి పథకానికి ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుండటంతో ఇప్పటికే ఆధార్ కార్డ పొందని వారు, ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకునేవారు, ఆధార్ కార్డులో డేట్ ఆఫ్ బర్త్, అడ్రస్ మార్పులు, పిల్లలకు ఆధార్ కార్డును నూతనంగా పొందడానికి, పిల్లల ఆధార్ కార్డు ఐదు సంవత్సరాల అనంతరం అప్డేట్ చేసుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు.ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి కోదాడ పట్టణానికి 10,20 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు.ఉదయం తెల్లవారుజామున చిన్న పిల్లలతో సహా బయలుదేరి ఆధార్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూ లైన్‌లో వేచి ఉంటున్నారు.దీంతో మధ్యాహ్నం లేక సాయంత్రం వరకు తమ వరుసక్రమం వస్తుం డడంతో ఆకలితో పస్తులతో అలమటిస్తున్నారు. గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కొరకు కొత్త మండలాలు ఏర్పాటు చేసి మరి వాటి పాలనాదక్షతకు సరైన అవసరాలు కల్పించకపోవడం శోచనీయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మండల కేంద్రానికి ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి :బద్దం కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ శాంతినగర్ గ్రామం,సిపిఐ మండల కార్యదర్శి మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు నేటికీ ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయలేదు.ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేయించాలంటే కోదాడలో ఉన్న ఆధార్ సెంటలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.చిన్న పిల్లలు కలిగిన తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారు.మండల కేంద్రానికి వెంటనే నూతనంగా ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలి.

## ఉత్తం పై ఆరోపణలు సరికాదు

*నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని విమర్శిస్తే కార్యకర్తలు ఊరుకోరని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి సుధీర్ హెచ్చరించారు.గత బిఆర్ఎస్ పాలనలో కోదాడ హుజూర్ నగర్ తోపాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక దివాలా తీసాయని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కోదాడ నియోజకవర్గం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నేతృత్వంలో సుమారు 700 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ఏడాది కాలంలోనే ముమ్మరంగా కొనసాగుతున్నాయని గత ఐదు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా ఉండి బొల్లం మల్లయ్య ఎన్ని కోట్ల రూపాయలు నిధులు కోదాడకు తీసుకువచ్చి ఎంత అభివృద్ధి చేసారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అన్నారు. గతంలో ఇప్పుడు ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి ల నాయకత్వంలోనే రెండు నియోజక వర్గాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అవినీతి లేకుండా దోపిడికి గురి కాకుండా ప్రజలు ఎవరి పనులు వారు చేసు కుంటున్నారని భవిష్యత్తు లో ఉత్తమ్ దంపతుల నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు అభివృద్ధి పదంలో అగ్రభాగాన నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.మంత్రి, ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు మానుకోవాలన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*కోదాడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:*



అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగాఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం పోరాడిన అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతూ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, అనంతరం మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని మాయమాటలతో గద్దెనెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశ చెందారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీఎన్నికల్లో వచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సోనియా గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే ఎల్ ఎన్ ప్రసాద్, కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, సుశీల రాజు మదర్, చందర్ రావు, నిరంజన్ రెడ్డి,కాజా మొయినుద్దీన్, నాగమల్లేశ్వరి, పాలూరి సత్య నారాయణ, గరినే శ్రీధర్,డేగ శ్రీధర్,మహమ్మద్ అజీమ్, బాగ్దాద్, పంది తిరపయ్య,బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మునగాల డిసెంబర్ 9 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ 60 ఏండ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత తెలంగాణ సోనియా గాంధీ దక్కిందన్నారు. పేద ప్రజల మధ్య తరగతి వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ హయాంలో నెరవేరుతుందన్నారు. తొలుత బర్త్ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు జానకిరెడ్డి, ఐఎటియుసి కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసర్ల. శ్రీనివాసరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు దేవినేని రవి, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి మండల నాయకులు గన్నా నర్సింహరావు, గ్రామశాఖ అధ్యక్షులు ఈదారావు,పనస శంకర్,చిర్రా శ్రీను, రషీద్,చిన్న,దానియేలు తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



## పల్లె దవఖానలో ఏసిఎఫ్ శిబిరం

*నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త.*




నడిగూడెం మండల కేంద్రంలోని పల్లె దవా ఖాన నందు ఏ సి ఎఫ్ క్యాంపు సోమవారం నిర్వహించారు.ఈ క్యాంపు నందు దగ్గు, తేమడ పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. దగ్గు వస్తే నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పల్లె దావ ఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి ఆశా వర్కర్లు సైదమ్మ లక్ష్మి సునీత లక్ష్మమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి

*మునగాల డిసెంబర్ 9 ప్రభాతవార్త*



రైతులందరి కి రుణమాఫీ వర్తింపచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కొక్కిరేణి సింగిల్ విండో చైర్మన్ చందా చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పిఎ సిఎస్ కార్యాలయం లో ప్రజా పాలన విజయోత్స వాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని సూచించారు.తమ సంఘం పరిధిలో రైతులకు స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణ సహాయం.సకాలం లో ఎరువులు అందిస్తున్నట్లు చెప్పారు.రైతులు సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో తిమ్మారెడ్డి చెన్నారెడ్డి, తిమ్మారెడ్డి వీర రాఘవరెడ్డి,వచ్చిపాల శీను,సంఘం ఇన్ చార్జి సిఈఓ గల్లా సుధాకర్, సిబ్బంది చందా ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు

## మండల స్థాయి సీఎం కప్

*నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త.*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారము వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు మాట్లా డుతూ నేడు బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులను సకాలంలో పాఠశాల కు రప్పించి క్రీడలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టా లన్నారు.ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ గా చామల కేశవరెడ్డి

*నిడమనూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త*



నిడమనూరు మండలంలోని రేగులగడ్డ గ్రామపంచాయతీలో ఆంజనేయ స్వామి చైర్మన్ గా దేవాదాయ, ఉత్తర్వులు మేరకు చామల కేశవరెడ్డి నియమితు లయ్యారు. మిర్యాలగూడ దేవాలయ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ తో పాటు సభ్యులను కూడా ప్రమాణ స్వీకారం చేశారు. బొల్లంపల్లి కలమ్మ, పిల్లి సైదమ్మ, చామల రాంరెడ్డి, అంజయ్య సభ్యులుగా నియమితులయ్యారు. చామల కేశవరెడ్డి మాట్లా డుతూ ఆలయ అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మరియు మాజీ ఎంపీపీ ఎడవల్లి రంగ సాయి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామేశ్వరి మట్టా రెడ్డి, కొండా శ్రీనివాసరెడ్డి, ముంగి శివ మారయ్య, . వివో నవీన్ కుమార్, సోమనబోయిన శ్రీనివాస్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*అనంతగిరి డిసెంబర్ 09 ప్రభాత వార్త:*

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాదే కోటేశ్వరరావు,మాజీ సర్పంచ్ డా. ముత్తినేని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సోనియాగాంధీ చొరవతో సాధ్యమైందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమ కారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీదే అని కొనియాడారు.తల్లి సోనియమ్మ కృషితోనే అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం అయిందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు.సోనియా మీద అభిమానంతోనే,ఆమె త్యాగాలను గుర్తించి,




తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రాన్ని ఇచ్చారన్న గౌరవంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టారన్నారు.తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలా తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని వివరించారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడ్డ అన్ని వర్గాలను గుర్తించి సమ న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కీట లక్ష్మీనారాయణ, ఆరెపూడి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనుపాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం దురదృష్టకరం

*దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 09:*

తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు సోమవారం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడాని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆరోపించారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారు బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడ లేదన్నారు. కెసిఆర్ దీక్ష దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి నిజమైన విజయ దివాస్ అన్నారు. కెసిఆర్ సుదీర్ఘ పోరాటం వల్లే డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన అని గుర్తు చేశారు. తెలంగాణ తల్లికి



నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నీల రవికుమార్. వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రామావత్ రమేష్ నాయక్, లోహిత్ రెడ్డి, బాబా, పొట్ట మధు, చంద్రమోళి, ఏసోబు, సత్య నారాయణ, జయలక్ష్మి, జానీబాబా, సతీష్, నాగార్జున, నజీర్, పరమేష్, హరికృష్ణ, వెంకటేష్, రాజేష్ నాయక్, భీమా నాయక్, శ్రీను పాల్గొన్నారు.

## సోనియాగాంధీ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు

*నిడమనూరు డిసెంబర్9 ప్రభాతవార్త*



నిడమనూరు మండల కేంద్రం లోని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని సోమ వారం నాడు నిడమనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి టీపీసీసీ డెలికేట్ సభ్యులు ముంగి శివ మారయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, బొల్లం శ్రీను, పోలే రవి, విశ్వనాధుల రమేష్, మాజీ సర్పంచ్ మాజీ దేవస్థానం చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, పగిళ్ల శివ చరక శ్రీను, వీరేశం, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కంచి పాపయ్య నాగయ్య పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ నిరసనకు దిగిన మహిళ

*చింతపల్లి,డిసెంబర్9,ప్రభాతవార్త:*




మండల కేంద్రానికి చెందిన తులసి రత్నకుమారి తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనకు దిగారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని కృష్ణరాయనిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దోతిరెడ్డి మోసపూరితంగా కురుమేడు ఎక్స్ రోడ్ వద్ద తన సొంత సెంటర్ను ఆక్రమించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు.తన ఇంట్లోకి తనను వెళ్లనివ్వకుండా గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురిచేస్తు న్నారని వాపోయింది.ఈ విషయంపై పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగలేదని ఆవేధన వ్యక్తం చేసింది. అధికార పార్టీ నాయకుడు కావడంతో అధికార యంత్రాంగం ఆయనకు సహకరిస్తున్నారని,తనకు వెంటనే న్యాయం చేయాలని కోరింది.

## డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి



**నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త.** నడిగూడెం మండలం తెల్లబల్లి నుండి రామాపురం మీదుగా,సాకిరాల వరకు డబల్ రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని , నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబూ తుకూరి వెంకటరెడ్డి ,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని కోరారు. వాహనాల రద్దీ పెరిగినందున డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఇరుకు రహదారితో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. రోజురోజుకు రద్దీ పెరుగుతుందన్నారు.

## రాచమల్ల వెంకట నారాయణ మృతి బాధాకరం

...మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి,డిసెంబర్9,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గోడుకొండ్ల (విటి నగర్)కి చెందిన రాచమల్ల వెంకటనారాయణ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.సోమవారం వెంకట నారాయణ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజి సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్, పోచయ్య, జగన్, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ మండపానికి విరాళం



**నడిగూడెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త.** నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మించుచున్న కళ్యాణ మండపమునకు బృందావనపురం గ్రామానికి చెందిన పుట్టనాగేశ్వరావు నాగేంద్ర 10,116 రూపాయలు విరాళముగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. దేవలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ.గజ్జి అప్పారావు .వందనపు దయాకర్ కోశాధికారి వందనపు సూర్యప్రకాశ్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

*కోదాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త:*




విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోనీ బాయ్స్ హై స్కూల్ నందు జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి బయో సైన్సు టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటో లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చిన్ననాటి నుంచి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. టాలెంట్ టెస్టులు విద్యార్థులు పోటీ పరీక్షలు రాయడానికి నైపుణ్య సామర్థ్యాలు పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విభాగంలో రేఖ శ్రీ ప్రథమ, నరేందర్ ద్వితీయ,తెలుగు మీడియం ప్రథమ నవ్య,సుబ్బలక్ష్మి ద్వితీయ స్థానల్లో నిలిచారు.వీరు ఈ నెల 18న సూర్యాపేట జిల్లా స్థాయిలో జరిగే బయోసైన్సు టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి, రాజు కె .అశోక్ గౌడ్, హేమలత, రాణి, కొండా వెంకన్న, రాపర్తి రామ నరసయ్య, ధనలక్ష్మి, బిందులత, వీర బ్రహ్మచారి, చిన్నప్ప, ముక్తార్, బడుగుల సైదులు, జానకిరామ్ , ఎస్కే ఖాజా మియా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

...మూడవరోజు నిరసన దీక్ష

...తెలంగాణతల్లికి వినతి పత్రం అందజేత

...దీక్షకు మద్దతు తెలిపిన ఉపాద్యాయ సంఘాలు

**మర్రిగూడ,డిసెంబర్9,ప్రభాతవార్త:** మండలంలోని స్థానిక మండల వనరుల కేంద్రం ముందు సోమవారం విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు మూడవరోజు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయా ఉపాద్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో 10వ తేదీనుండి నిరవదిక సమ్మెకు వెళతామని తెలియజేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్దీకరించి న్యాయం చేయాలని అన్నారు.ఎస్ఎస్ఏ మండల అధ్యక్షులు సైదులు ,ప్రధాన కార్యదర్శి జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి 10 లక్షలు,ఆరోగ్యబీమా,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు,మరణించిన ఉద్యోగులకు 15లక్షల ఎక్స్‌గ్రేసియా, 61సం.లు నిండిన వారికి 20 లక్షల బెనిఫిట్స్, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని,పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు 12 నెల వేతనంతోపాటు రెగ్యులర్ అయ్యేవరకు మినిమం టై స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్షకు మద్దతుగా ఉపాద్యాయ సంఘం నాయకులు,పిఆర్‌టియు మండల అధ్యక్షులు పాల్వాయి వెంకట్‌రెడ్డి,జనరల్



సెక్రటరీ మాస బాలరాజు,ఎస్సీ ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చిరాం నాయక్,యుటిఎఫ్ సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య,టిపియుఎస్ అధ్యక్షులు రమణ,ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,డిటిఎఫ్ మండల అధ్యక్షులు నాగేంద్రమ్మ,టిటిపి మండల స్థాయి అధ్యక్షులు రమావత్ విఠల్, ప్రధాన కార్యదర్శి రమేష్,సమగ్రశిక్ష ఉద్యోగులు,కెజీబివీ బోధన, బోధనేతన సిబ్బంది ,మండల స్థాయిలో మండల స్థాయి ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిసిఓ, మెసేంజర్, కాంప్లెక్స్ స్థాయి సిఆర్పీలు,పాఠశాల స్థాయి పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్, ఐఈఆర్‌పి పాల్గొని మండల విద్యాధికారి బి.శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్

...మూడవరోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

**మునుగోడు,డిసెంబర్9,ప్రభాతవార్త:** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడు మండల విద్యా వనరుల కేంద్రం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు మూడవరోజు సోమవారం నిరసన రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు కొనసాగించారు.దీక్షకు మద్దతుగా పిఆర్‌టియు మండల అధ్యక్షులు యూసుఫ్‌పాషా, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం.నటరాజు, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు మాట్లాడుతూ మూడురోజులనుండి రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరాహార దీక్ష చేస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని అన్నారు. ప్రభుత్వం స్పందించ కుంటే 10వ తేదీనుండి సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఐతరాజు రేణుక మాట్లాడుతూ సమ్మెతో ఆయా పాఠశాలలో బోధన ,విధులు నిలిచిపోతాయని ,ప్రభుత్వం వెంటనే



స్పందించి తమ డిమాండ్‌లు నెరవేర్చాలని అన్నారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగలందరినీ రెగ్యులర్ చేయాలని,ఆ లోపు పేస్కేల్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు మేడి సావిత్రి, రేణుక, వసంత, జి.స్వాతి,ధనమ్మ, రమణ, గీత, బోధనేతర సిబ్బంది అలివేలు, కమలమ్మ, సుజాత,మంగమ్మ, నాగమణి,భారతి, ఎంఐఎస్ దివ్య, సిసివో చంద్రమౌళి,ఐఈఆర్పి ఇందిర, పార్ట్‌టైం ఇస్‌స్ట్రక్టర్ అంజయ్య, సిఆర్పిలు జీడిమడ్ల సైదులు, ఐతగొని సతీష్ పాల్గొన్నారు.

## పత్తి సిసిఐ కేంద్రాలలో అవకతవకలను అరికట్టాలి

...ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



**మర్రిగూడ,డిసెంబర్9,ప్రభాతవార్త:** పత్తి సిసిఐ కేంద్రాలలో జరిగే అవకతవకలను అరికట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు.సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లోని వివిద పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలలో దళారులకు స్థానం కల్పిస్తూ ,రైతులకు అన్యాయం చేస్తున్నారని, వారు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. పత్తి పంటను నిజమైన రైతులు తీసుకువచ్చే పత్తిని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాలవద్ద అధికారుల పర్య వేక్షణ ఉండాలని అన్నారు.తేమ పేరుతో పత్తిని కొనుగోలు చేయకపోగా, దళారులు తెచ్చిన పత్తిని నేరుగా అధికారుల అండదండలతో సిసిఐ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం రైతులు పండించి పత్తి పంటకు మద్దతు ధర క్వింటాలుకు 12,500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇకనైనా పత్తి సిసిఐ కేంద్రాలలో జరిగే అవకతవకలను అరికట్టకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బండ శ్రీశైలం, ఎండి ఆసిన్,సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,నల్పరాజు సైదులు, మాదుగుల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*మర్రిగూడ,డిసెంబర్9,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రధాత ,కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు.ఈ ఈ కార్యక్రమంలో మాజి మాల్ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు ఉపాధ్యక్షులు కల్లెంటస జయపాల్‌రెడ్డి,మాజి సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ ,మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,బేతం వెంకటేష్,గ్రామశాఖ అధ్యక్షులు పొనుగోటి శేఖర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలుగౌడ్,మహేశ్వరం సతీష్,ఎలిమినేటి సత్తిరెడ్డి,పల్ల మల్లేష్,ఈద రాములు,గ్యార యాదయ్య, పగడాల యాదయ్య, ఎడ్ల ముత్తయ్య, మజి ఉప సర్పంచ్ గోర్ర నరసింహ,ఎండి సర్పుద్దిన్, వెంకటేష్, అంజయ్య, చంద్రయ్య, వెంకటేష్,కొండల్,శేఖర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*చండూరు,డిసెంబర్9,ప్రభాతవార్త:*



తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్,మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుజా ఉద్దీన్,పల్లె వెంకన్న,మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, జిల్లా నాయకులు కోడి శ్రీనివాసులు,మాజి ఎంపిటిసి ఇరిగి రాజు,కారింగ్ రామ్మూర్తి,కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,మాజి సర్పంచ్ సాపిడి రాములు,మేకల వెంకట్,చొప్పరి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కల్లెట్ల మారయ్య,భీమనపల్లి శేఖర్,పాల్గొన్నారు.

## మాజి సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు


*మర్రిగూడ,డిసెంబర్9,ప్రభాతవార్త:*



సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులపై చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా సోమవారం స్థానిక పోలీసులు మాజి సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన అనంతరం మర్రిగూడ మాజి సర్పంచ్ నల్ల యాదయ్య, కొండూరు మాజి సర్పంచ్ కుంభం నర్సమ్మ మాధవరెడ్డిలు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.పదివి కాలం అయిపోయి ఏడాది గడుస్తున్నా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు.జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో బిల్లులపై చర్చించాలని అన్నారు.

## సిఎం రిలీఫండ్ చెక్కులు అందజేత

*మర్రిగూడ,డిసెంబర్9,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు సోమవారం అందజేశారు.సిద్దపురం చంద్రయ్య,సిరసవాడ యాదమ్మలకు 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్‌రెడ్డి, తాజా మాజి సర్పంచ్ ఐతపాక జంగయ్య అందజేశారు.ఈ కార్యకమ్రంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొలుకులపల్లి శంకర్, మండల యూత్ ఉపాధ్యక్షుడు లవకుమార్‌గౌడ్,మండల నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలన

**మునగాల డిసెంబర్ 9 ప్రభాతవార్త** మునగాల మండలంలోని మాధవరం మునగాల గ్రామాలలో ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై మొబైల్ విచారణల ప్రక్రియను రెవెన్యూ డివిజనల్ అధికారి కోదాడ సూర్యనారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో చేసుకున్న ప్రతి దరఖాస్తు పరిశీలించనున్నట్లు చెప్పారు. దరఖాస్తుల ద్వారా అర్హులను గుర్తించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ అక్షిత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చింతల యాదయ్య స్వామి పదునెట్టాం బడి మహా పడి పూజ మహోత్సవం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 9** నకిరేకల్ పట్టణానికి చెందిన చింతల యాదయ్య గురుస్వామి పదునా నెట్టుబడి మహోత్సవం ఆదివారం పన్నాల గూడెం పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హర పుత్ర అయ్యప్ప స్వామి దేవా లయంలో ఆదివారం నాడు కేరళ తంత్ర బ్రహ్మశ్రీ ప్రదీప్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయంలో కన్నుల పండుగ అంగరంగ వైభవంగా పదునెట్టం బడి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు అభిషేకాలు అష్టోత్తరాలు కలి ష పూజ పదునెట్టంబడి ముట్టించుట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అంతకుముందు అయ్యప్ప స్వామి విగ్రహంతో పురవీధు లలో స్వాములు ఊరేగింపుగా వెళ్తూ పె టై తుల్లి ఆడుతూ స్వామి వారిని ఊరేగిస్తూ పూజ కార్యక్రమం దగ్గరికి తీసుకొచ్చారు అనంతరం భక్తులకు స్వాములకు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ రఘునందన్ రెడ్డి గురు స్వాములు నారీ రామచంద్రస్వామి ఆరాల వెంకన్న స్వామి శేషరాజుపల్లి వీరస్వామి కనుకుంట్ల సంజీవరెడ్డి స్వామి గోపిశెట్టి గిరి స్వామి కిరణ్ స్వామి రవి స్వామి



పాలూరు వెంకట్ రెడ్డి స్వామి బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి స్వామి కృష్ణారెడ్డి స్వామి నడికుడి సైదులు స్వామి నడికుడి సురేష్ స్వామి లక్ష్మీకాంత్ స్వామి యాదయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

### టైరు పగిలి అదుపుతప్పడంతో.. డివైడర్ ను ఢీకొట్టి.. రోడ్డు

### అవతలి వైపు చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

**చిట్యాల రూరల్, డిసెంబర్ ౦9, ప్రభాతవార్త :** ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పగలడంతో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి రోడ్డు అవతలివైపు చెట పొదల్లోకి దూసుకెళ్లి ఆగిన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఇంట్ర్ సిటీ స్మార్ట్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు పెద్దకాపర్తి శివారుకు రాగానే ఒక్కసారిగా ముందు భాగంలోని ఓ టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో పాటు అమాంతం రోడ్డు దాటి అవతలి వైపు చెట్లపొదల్లోకి దూసుకెళ్లి ఆగిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణీకులు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచారు. తేరుకొని చూసేసరికి ఎవరికి పెద్దగా ప్రమాదం జరగకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణీకులంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈప్రమాదంలో డ్రైవర్ తో పాటుగా




మరో ప్రయాణికురాలికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డు అవతలి వైపు నుండి కూడా ఎలాంటి వాహనాలు ఎదురుగా రాకపోవడం, రోడ్డు పక్కన బస్సు దూసుకెళ్లకుండా.. చెట్లు ఉండటం వల్ల పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ ప్రమాదంపై తమకు ఫిర్యాదు అందలేదని చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

# ఘనంగా నారికేళ, మహామండల పడిపూజ

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన గురుస్వామి గడుసు శశిదర్ రెడ్డి 18వ పడి నారికేళ పూజ, మహా మండల పడిపూజ కార్యక్రమం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాయి ఆర్‌కెవి తాంత్రి గురుస్వామి అల్వాల్ అయ్యప్ప గుడి గురుస్వామి ఆధ్వర్యంలో తాంత్రిక విధానంలో ఘనంగా నిర్వహించారు. పూజాది కార్యక్రమాలకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిధిగా హాజరయి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు దుగ్గ రాజశేఖర్ రెడ్డి, బెల్లి వెంకన్న, మట్టిపల్లి యాదగిరి, మాజి సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, మాజి ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, మాజి సర్పంచ్ మల్గా బాలకృష్ణ, ఆలయ మాజి చైర్మన్ రాజశేఖర్



రెడ్డి, పున్నపు రాజు, యాదగిరి, వారాల రమేష్, నర్సిరెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటయ్య, ప్రభాకర్ రెడ్డి, వివిధ ప్రాంతాల గురుస్వాములు, చెర్వుగట్టు గ్రామానికి చెందిన అయ్యప్ప మాలాధరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ

### కాంగ్రెస్ పార్టీ గుండ్రాంపల్లి అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్



**చిట్యాల రూరల్, డిసెంబర్ ౦9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ గుండ్రాంపల్లి అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఏఐసీసీ మాజీ అధినేత్రి సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను సోమవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కేకును కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. జన్మదిన శుభాకాంక్షలు సోనియమ్మ, సోనియాగాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామస్తులు, కార్యకర్తలకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించి తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని అన్నారు. దేశ ప్రధాని పదవి వచ్చినా వద్దనుకొని వదిలిన మహానాయకురాలు సోనియమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేసిన దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 9*



ఈరోజు నియోజకవర్గ కేంద్రంలోని వృద్ధాశ్రమంలో తెలంగాణ ఇచ్చిన తల్లి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్ల పంపిణీ చేసిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి కృష్ణారెడ్డి, యూసుఫ్,చెనగోని రాజశేఖర్,పందిరి సతీష్, నల్లగొండ మహేశ్, వంటేపాక నక్షత్, సైదులు,పశుపతి,సాయి, సురేష్ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంటేపాక యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ తల్లి విగ్రహం జీవన విధానానికే ప్రతి బింబం

### ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 9** ఈరోజు శాసనసభ సమావేశాల్లో గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 9 చారిత్రాత్మక దినం సోనియా దయ వల్లే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ తల్లి విగ్రహం జీవన విధానానికి ప్రతిబింబం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పోరాట స్ఫూర్తిని బలిదానాలను గుర్తించి చలించి పార్టీని పణంగా పెట్టి మరీ..ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా సోనియా ఇచ్చిన తెలంగాణ 10 ఏళ్లలో నియంతృత్వ పాలన నియంత పాలనకు విసుగెత్తిన ఉద్యమ స్ఫూర్తి కలిగిన తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు. తెలంగాణ ప్రసాదించిన సోనియా జన్మదినోత్సవం రోజున ప్రజాపాలనకు ఏడాది పూర్తవుతున్న శుభ ముహూర్తాన సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమే. తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజల శ్రమైక జీవనానికి ప్రతిబింబం. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును హర్షిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న....

# సోనియా గాంధి రుణం తీర్చుకోవాలి-బత్తుల

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసి తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధి రుణం తీర్చుకోవాల్సిన అవసరం ప్రతి తెలంగాణ వాసిపై ఉందని నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.సోమవారం సోనియాగాంధి 78వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలను అందుకోవాలనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధి చెప్పిన దానికి విరుద్ధంగా గత పదేళ్ళుగా రాష్ట్రం అభివృద్ధి చెందకపోగా ధనిక రాష్ట్రం కాస్తా పేద రాష్ట్రంగా మిగిలిందని ఇప్పుడు వచ్చిన ఇందిరమ్మ పాలనలో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుందని, అందుకే ఏడాది క్రితం సోనియమ్మ పుట్టినరోజును పురస్కరించుకుని అధికరంలోకి వచ్చి వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ మహాలక్ష్మి పథకం క్రింద ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వందేనని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, యానాల రాంరెడ్డి, వడ్డెగోని నర్సింహ్మా, దూదిమెట్ల స్రవంతి వెంకన్న, జెరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, అచ్చాలు, ఐతరాజు యాదయ్య, రాధారపు భిక్షపతి, దోసాపాటి ప్రసాద్ ,బోడ శంకర్, ఎస్.కె.సమ్మద్, జిల్లా చిన్నా, మంద శ్రవన్, వేముల నర్సింహ్మా, వెంకన్న, లింగాల రాములు, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుళ్ళ సంపత్, సర్వర్, జిల్లా మహేశ్, చిలుక శ్రీను, రహీంఖాన్, లింగస్వామి, చాంద్‌పాల్గొన్నారు.

# మంజూరై పురోగతిలో ఉన్న పనులు ,పెండింగ్ లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సాధించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 9*

సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించి నప్పుడు ఆయా పాంశాలలు, హాస్పిటల్లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయాల్సిన మోలిక వసతులు, తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా గుర్తించినట్లయితే అన్నింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాలని చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఆయా శాఖల ద్వారా పనులు మంజూరై మొదలుపెట్టి మధ్యలో ఆగి పోయినవి, అలాగే ఇంకా మొదలుపెట్టని, పెండింగ్ లో ఉన్న వాటిపై దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ నెలా ఖరులోగా ఈ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సీఎం కప్ పోటీలను గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కలుషిత ఆహారం, అపరిశుభ్రత వంటి కారణాల వల్ల పాఠశాల విద్యార్థులు అసస్వతకు గురి కాకుండా అనారోగ్యం పాలు కాకుండా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ లో ఎక్కడైనా తప్పులు గుర్తించినట్లైతే వెంటనే సవరించాలని అన్నారు . ఈ నెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా సందర్శనను విజయవంతం చేసినందుకు కలెక్టర్ జిల్లా అధికారు లను అభినందించారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పని చేయాలని అన్నారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరిం మంజూరై పురోగతిలో ఉన్న పనులు ,అలాగే పెండింగ్ లో ఉన్న పనుల పూర్తి పై జిల్లా అధికారులు దృష్టి సారించారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ప్రత్యేక అధికారులు మండలాలను సందర్శించినప్పుడు ఆయా పాఠశాలలు, హాస్పిటల్లు, ఇతర ప్రభుత్వ సంస్థలలో ఏర్పాటు చేయాల్సిన మోలిక వసతులు, తీసుకోవాల్సిన చర్యలు ఏమైనా గుర్తించినట్లయితే అన్నింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాలని చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఆయా శాఖల ద్వారా పనులు మంజూరై మొదలుపెట్టి మధ్యలో ఆగిపోయినవి, అలాగే ఇంకా మొదలుపెట్టని, పెండింగ్ లో ఉన్న వాటిపై దృష్టి సారించాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ నెలాఖరులోగా ఈ సర్వే పూర్తి చేయాలని అన్నారు. సీఎం కప్ పోటీలను గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కలుషిత ఆహారం, అపరి శుభ్రత వంటి కారణాల వల్ల పాఠశాల విద్యార్థులు అసస్వతకు గురి కాకుండా అనారోగ్యం పాలు కాకుండా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ లో ఎక్కడైనా తప్పులు గుర్తించినట్లైతే వెంటనే సవరించాలని అన్నారు . ఈ నెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా సందర్శనను విజయవంతం చేసినందుకు కలెక్టర్ జిల్లా అధికారులను అభినందించారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా పని చేయాలని అన్నారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు . కాగా ఈ సోమవారం (64 )మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు.

## నల్లగొండ




# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 9*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# నూతన కానిస్టేబుల్ లకు పోలీస్ స్టేషన్ ల వారీగా కేటాయింపు

**విధుల నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**శిక్షణలో నేర్చుకున్న అంశాలు వృత్తిరీత్యా అమలుపరచాలి జిల్లా ఎస్పి..**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 9** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు రిక్రూట్మెంట్ నందు ఉద్యోగం పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చిన 290 మంది నూతన సివిల్ కానిస్టేబుల్స్ కు పోలీసు స్టేషన్ల వారీగా విధుల నియామక పత్రాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నూతన కానిస్టేబుల్ లకు ఎస్పీ గారు శుభా కాంక్షలు తెలిపి మాట్లాడుతూ సమాజంలో పోలీసు విధులు అనేవి చాలా ప్రత్యేకమైనవి, విధుల నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు పై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా తమకు అప్పగించిన విధులు నిర్వర్తించాలని అన్నారు.వివిధ సమస్యలతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వారికి న్యాయం జరిగే విధంగా ధైర్యం, భరోసా కల్పించి పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను వృత్తి రీత్యా అమలుపరుస్తూ, క్రమశిక్షణతో ఉంటూ విధులు నిర్వర్తించాలి, సమయానికి విధులకు చేరుకోవాలి, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి విధులైనా నిర్వర్తించే విధంగా మానసిక దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలి, ఎలాంటి పరిస్థితుల నైనా ఎదుర్కోవాలి అన్నారు. విధులతో పాటుగా మీ యొక్క ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రతి రోజూ వ్యాయామం,క్రీడలు లాంటి వాటిని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను,సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలిపిన ..ఉపాధ్యాయ సంఘాలు

*చింతపల్లి,డిసెంబర్9,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలంలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండల విద్యావనరుల కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి నాలుగవరోజుకు చేరింది.ఈ నిరాహార దీక్షకు పిఆర్టియు,టిఎస్ యుటిఎఫ్ ,టిపియుఎస్,ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు,ప్రజల నుంచి మద్దతు తెలపాలని కోరారు.మద్దతు తెలిపినవారిలో పిఆర్టియు మండల అధ్యక్షులు పాల్వాయి వాసుదేవరెడ్డి,టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు నారాయణ,తెలంగాణ ప్రాంతీయ యుటిఎఫ్ అధ్యక్షులు నారాయణ,తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాలచారి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వెంకన్న,సమగ్ర శిక్ష సంఘ సభ్యులు మండల అధ్యక్షురాలు వాసవి,హోలీ సుధీర్కుమార్,జనరల్ సెక్రటరీ ఆర్.లక్ష్మి, నారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులు జగ్రామ్,జిల్లా అసోసియేట్ మెంబర్ దుపాటి రమేష్,రాష్ట్ర కార్యదర్శి మల్లేశం,రాష్ట్ర అసోసియేట్ సభ్యులు బసవరాజ్ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ ఆనంద్ బాబు,ఉపాధ్యక్షులు వెంకటేశంలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ట్రెజరర్ సైదులు, సిఆర్పిలు లక్ష్మి,ఐఈఆర్పి వరదాచార్యులు ,ఎల్ఎన్ రావు,సిసి షఫియుద్దిన్, ఎంఐ ఎస్.నరేష్,పిటిఐ ఎల్యు కళ్యాణి రుద్రమదేవి, అనురాధ, అనూష, సుకన్య,స్వాతి, చంద్రకళ,కలమ్మ పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**...ఉజ్జిని యాదగిరిరావు**



**చింతపల్లి,డిసెంబర్9,ప్రభాతవార్త:** డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఐ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలి రావాలని మునుగోడు మాజి శాసన సభ్యులు ఉజ్జిని యాదగిరి రావు కోరారు.సోమవారం మండలంలోని హరిజనాపురం గ్రామంలో నిర్వహించిన సిపిఐ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడేతూ 26 డిసెంబర్ 1925న ఏర్పడిన సిపిఐ నాటినుండి నేటివరకు పేద ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ అన్నారు.నల్లగొండలో డిసెంబర్ 30న సిపిఐ 100 సంవత్సరాల విజయోత్సవ సంబరాల్లో భాగంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నందున పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రజలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,త్వరగా అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, అంజాలరావు, శేఖరాచారి, ఇద్దయ్య,లక్ష్మయ్య బుచ్చయ్య, నరసింహ,వెంకటయ్య,శాఖ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**రామన్నపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను సోమవారం సుభాష్ సెంటర్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక ను కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కల అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చేసిన ఘనత సోనియా గాంధీకి దక్కిందని, ఈ ప్రాంత ప్రజలు వారికి చిరస్థాయిగా రుణపడి ఉంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు మోటి రమేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అబ్రహం కుమార్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాజర్, గురజాల అంజిరెడ్డి, మహమ్మద్ అక్రమ్, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, గురుకు శివ, అనంత కుమార్, బొడ్డు శంకరయ్య, బొడ్డు సాలయ్య, రాపోలు రాజశేఖర్, మహమ్మద్ అజార్, కేశవ దాసు ఉదయ్, చింతల కృష్ణ, మోటి మహేష్, మహమ్మద్ కరీం, మీర్జా ఈనా తుల్లా బేగ్, గాదె కృష్ణ, శివ పాల్గొన్నారు



## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు:

**బీబీనగర్ డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పాలంచి శ్రీకాంత్, ఎండి అక్బర్ ఎండి మోహిన్, కాసుల రఘు నందన్ గౌడ్, బెండ ప్రవీణ్, సోమశివ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గోశాలపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని ధర్నా

**భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై కిరాయి గుండాలు దాడి చేసి గోశాలను ధ్వంసం చేసిన దుండగులనువెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బిజెపి, బీఆర్ఎస్, విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని, బజరంగ్ దళ్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో ప్లాకార్డ్ లతో ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. దాడికి పాల్పడిన జెసిబి ని సీజ్ చేసి, దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తే గోమాత పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి, బీఆర్ఎస్, పలుసంఘాల నాయకులు కందుల శంకర్, కర్రె ప్రవీణ్,తునికి దశరథ,జంపాల దశరథ,కుండే గణేష్, శివ సాయి, మైదం భాస్కర్, పెరపు ఆనంద్, పాశికంటి సంపత్, దయ్యాలా సంపత్, అయిలి సందీప్, కటకం వెంకటేష్, మిట్టపల్లి భాస్కర్, మిట్టపల్లి వీరస్వామి, జూకంటి సంపత్, జూకంటి కృష్ణ, భోగ శివ, జట్ట బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత:

**ఆత్మకూరు ఎం డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

మండల కేంద్రానికి చెందిన విళీగీ। నాయకులు చేపూరి(తమ్మల్) సోమేశ్వర సాయి తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు.అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్,శితిదిళీ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుండెగాని ఐలయ్య,280 వ బూత్ ఇంచార్జ్ మూరారిశెట్టి మల్లేశం, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్లు దిగోజు శ్రీనివాసచారి, యాస గోవర్ధన్ మున్నూరు కాపు సంఘం అద్యక్షులు కోల లక్ష్మయ్య,నాయకులు జన్నాయికోడె రాములు,స్వామి,ఎద్దు వెంకన్న, జన్నాయికోడే యుగంధర్,దేవరకొండ రాము,రంగ శ్రీను,దంతురి శ్రీశైలం,ఎలగందుల శ్రీనివాస్, కోరే మల్లేష్,ఎలినినేటి మురళీ, ఎలగంధుల మహేష్,తవిటీ రాజు,గుండెగానీ కిరణ్,తొండల అనిల్, రాచమల్ల ప్రసాద్, లోడీ మహేష్,కోరే హరీష్, పైల్ల మహేష్, పంజాల వివేక్, నంగునూరి శివ,సింగిరెడ్డి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదినం సందర్బంగా నోట్ పుస్తకాల పంపిణీ

**భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఆవేస్ చిస్తి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ లు హాజరై పాఠశాల లోని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య, జనగాం సత్తయ్య, రాసాల కొండల్, ముంతా గణేష్, పిట్టల తిరుమలేష్, సంపంగి అర్జున్, యేషబోయిన శివప్రసాద్ పాల్గొన్నారు.






## అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ మృతి

**వలిగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని ఎదుర్లగూడెం స్టేజి సమీపంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి ప్రక్కన చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు బీబీనగర్ మండలం మాదారం



గ్రామానికి చెందిన సందెల శివయ్య (44) వృత్తిరీత్యా ఆటోడ్రైవర్. మృతునికి భార్య శారద కూతుర్లు తేజస్విని మాన్య ఉన్నారు. ఆదివారం మధ్యాహ్నం భువనగిరి బస్ స్టేషన్ వద్ద వేములకొండకు కిరాయికి మాట్లాడుకొని వెళ్లినట్టు తెలుస్తుంది. రాత్రి 8 గంటల వరకు తన భర్త ఇంటికి రాలేదని భార్య ఫోన్ చేయగా వేములకొండకు కిరాయికి వచ్చిన వస్తానని సమాధానం చెప్పి రాత్రి 11 గంటల వరకు కూడా రాకపోవడంతో ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తోటి ఆటో డ్రైవర్లకు ఫోన్ చేయగా కనిపించలేదని సమాధానం చెప్పారని, సోమవారం ఉదయం వలిగొండ మండలం ఎదుర్లగూడెం స్టేజి సమీపంలో శవమై కనిపించాడు. మృత్రి వద్ద ఉన్న సెల్ ఫోను, ఆటో కూడా లేకపోవడం తో హత్య చేశారన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికితరలించి, మృతుని భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**వలిగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్టం ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం



వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్ నాయకులు నూతి రమేష్, బద్దం. సంజీవరెడ్డి, బత్తిని. సహదేవ్, లింగయ్య గరిసె.రవి, నీరజ రెడ్డి,ఈతప.రాములు, కాసుల వెంకన్న, పాలకూర.వెంకటేశం, బత్తిని. వరుణ్, కొంత. నవీన్, తోట.సాయి, ఎండి.సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా బయో సైన్స్ టాలెంట్ టెస్ట్

**ఆత్మకూరు డిసెంబర్ 9 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బయో సైన్స్ టాలెంట్ పరీక్ష ప్రశాంతంగా సోమవారం ముగిశాయని మండల విద్యాధికారి కె.మహదేవ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.విజయ లక్ష్మి, జె.మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు



# మూలానపడ్డ సమాచారహక్కు బోర్డులు

### . సమాచారం కోసం పౌరుల ఇబ్బందులు

మిర్యాలగూడ. డిసెంబర్ 9 ప్రభాతవార్త

పౌర సేవల్లో పారదర్శకత కోసం రూపొందిన సమాచారహక్కు చట్టం మిర్యాలగూడలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో పౌరసేవలతో పాటు సమాచార కార్యదర్శి పేరు సెల్ నెంబర్లు కచ్చితంగా ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ పలు ప్రభుత్వ శాఖల్లో అమలు కావడం లేదు. ఏకంగా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో పౌర సేవల చార్ట్ తో పాటు సమాచార హక్కు చట్టం బోర్డు ఓ మూలన పడి ఉండటమే ఇందుకు నిదర్శనం. ఒక్క మున్సిపల్ కార్యాలయంలోనే కాదు ఆర్ అండ్ బీ శాఖ, తహసీల్దార్, ఎంపిడివో, ఉపాధిహామీ, కార్మికశాఖ కార్యాలయాల్లో మచ్చుకు కూడా సమాచారహక్కు చట్టం 2005 బోర్డులు ప్రజలకు కనపడటం3 లేదు. దీంతో సమాచారం కోసం వచ్చే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



సమాచార హక్కు బోర్డుల ఏర్పాటు చేయకపోవడం పట్ల సమాచారహక్కు వికాస సమితి మండలఅధ్యక్షులు ఎం ఏ కలీమ్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు షేక్ సల్మాన్ లు అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డు లు ప్రదర్శించడంతో పాటు సంబంధిత అధికారి పేరు సెల్ నెంబర్లు కచ్చితంగా ప్రదర్శించాలని డిమాండ్ చేశారు.

# అక్రమంగా నమోదైన ఓట్లను తొలగించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ డిసెంబర్ 9 ప్రభాతవార్త

వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల జాబితాలో అక్రమంగా నమోదైన ఓటర్లను తొలగించాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటికు టీఎస్ యుటిఎఫ్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి నాగమణి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జయరాజు ప్రధాన కార్యదర్శి సాజిద్ అలీ ఉపాధ్యక్షురాలు రజియా లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభమై మొదటి దశ పూర్తయిందని ముసాయిదా జాబితా విడుదల చేయబడింది అన్నారు.ముసాయిదా జాబితాలో ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ డిగ్రీ కళాశాలలు సాంకేతిక విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధ్యాపకులు ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసి ఉన్నారన్నారు. దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా అనుమతించి ఓటర్ ఎన్రోల్



చేసినట్లు మా దృష్టికి వచ్చిందని యుటిఎఫ్ నాయకులు సబ్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్ ను జిల్లా విద్యాశాఖ అధికారి కౌంటర్ సంతకం ద్వారా ధ్రువీకరించాలన్నారు. ప్రైవేట్ జూనియర్ కళాశాల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్స్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి కౌంటర్ సంతకం చేయాలని అదేవిధంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్లు రీజినల్ జైన్ డైరెక్టర్ కౌంటర్ సంతకం చేయాలన్నారు.

# దీక్షలకు పలు ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం

త్రిపురారం. ప్రభాతవార్త:

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల పలుకు ఉపాధ్యాయ సంఘాలు మధ్యాహ్న భోజన విరామ సమయంలోసంఘీభావం ప్రకటించాయి. స్థానిక మండల వనరుల కేంద్రం వద్ద ఈనెల 6 నుండి చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్, మండల అధ్యక్షులు మదన్ మోహన్, పి ఆర్ టి యు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, కె శ్రీనివాసాచారిలు మాట్లాడుతూ విద్యాశాఖలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, లేదంటే పే స్కేల్ వర్తింపజేయాలని, మహిళా ఉద్యోగులకు 108 రోజుల వేతనంతో కూడిన ప్రసూతిసెలవులు, విధి నిర్వహణలో చనిపోయిన ఉద్యోగులకు 10 లక్షల ఎక్స్ గ్రే షియా తదితర న్యాయమైన డిమాండ్ పరిష్కారం కొరకు



ప్రభుత్వం చేయాలన్నారు. అనంతరం వారికి అరటి పండ్ల ను అందజేశారు. వారికి సంఘం అధ్యక్షులు ఏ రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి, లిలీలీ బీటీ ఏ. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిజాల విష్ణుకుమార్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, జిల్లా రిసోర్స్ పర్సన్స్ మధు కుమార్, సతీష్ తదితరులున్నారు.

# సిఎం ఆర్ ధాన్యం బహిరంగ వేలం

పాగరిడేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

:గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సుమారు 315.53 క్వింటాళ్ల సిఎంఆర్ బిడియాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు గరిడేపల్లి తాసిల్దార్ బండ కవిత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మాదే అప్పలకొండ మరియు ఇతరుల నుండి స్వాధీనపరచుకున్న సుమారు 316 క్వింటాళ్ళ సీఎంఆర్ ధాన్యాన్ని డిసెంబర్ 18 వ తారీకు గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు వేలానికి సంబంధించిన సీఎంఆర్ దాన్యం యొక్క నాణ్యత శాంపిల్ ను నేరేడుచర్ల లోని తిరుమల రైస్ కార్పొరేషన్ లో పరిశీలించుకుని డిసెంబర్ 18 లోపు 4000 రూపాయల డిడిని తాసిల్దార్ గరిడేపల్లికి చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలంలో పాల్గొనే వారికి కచ్చితంగా ట్రేడింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. వేలంలో గెలిచిన వ్యక్తి యొక్క డబ్బును గరిడేపల్లి తాసిల్దార్ వద్ద నిలువ చేసి మిగిలిన పాటదారుల డిడి అమౌంట్ వెంటనే వాపస్ చేస్తామని, పాట పాడిన వ్యక్తి డిడి అమౌంట్ కూడా నిర్ణీత సమయంలో చెల్లించనట్లయితే వాపస్ చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్‌గా చింతకాయల సురేష్

మాడుగులపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ, ఇటీవల నియోజకవర్గం, మండల వ్యాప్తంగా యూత్ అధ్యక్షుల నియామకానికి, ఆన్ లైన్ ఓటింగ్ నిర్వహించగా, ఆ ఓటింగ్ ఫలి తాలలో, మాడుగులపల్లి మండల అధ్యక్షుని గా, కల్వల పాలెం గ్రామానికి చెందిన, చింత కాయల సురేష్ ఎన్నికై నట్లు, తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన ఎన్నికకు, సహకరించిన జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ యూత్ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మిర్యాలగూడ వార్త

# సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మిర్యాలగూడ. డిసెంబర్ 9 ప్రభాతవార్త

సమగ్ర శిక్షణ పథకం కింద పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ట్రస్మా జిల్లా కార్యదర్శి గాదె రవీందర్ రెడ్డి, రాష్ట్రనాయకులు మారుతి అమరే ందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం వారు మిర్యాలగూడ లో మా ట్లా డుతూ డిమాండ్ల పరిష్కారం కోరుతూ చేపట్టిన రిలే దీక్షలు చేస్తునట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కే.కే జయరాజ్, శ్రీపతి శ్రీనివాస్, రాజు, అనంతుల సోమయ్య సైదులు తదితరులు పాల్గొనగ నాగమణి ముర్తాల శ్రీనివాస్ రెడ్డి, కోడిరెక్క జయరాజు సాజిద్ అలీ సంఘీ భావం తెలిపారు

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మిర్యాలగూడ. డిసెంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ (గెతిదీతి ) జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నూతన ప్రధాన కార్యదర్శి ధీరావత్ సైదా నాయక్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యోగుల సంఘ సమస్యలపై అందరి సహకారంతో సంఘటితంగా పనిచేయాలని నూతన కార్యవర్గాన్ని కోరారు. సంఘం జిల్లా చైర్మన్ గా మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు తీదేవ్ సింగ్, వైస్ చైర్మన్ గా బి వేణుగోపాల్, అధ్యక్షులుగా కే. రవికుమార్, కోశాధికారిగా ఎం. కీర్తి, అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్. శ్రీ లక్ష్మి, ఉపాధ్యక్షులు 1 ఎం డి హారిత, ఉపాధ్యక్షులు 2 ముని కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శులుగా ఎం సరిత, గుర్రం సరిత, సాంస్కృతిక కార్యదర్శిగా లక్పతి, వ్యవస్థీకృత కార్యదర్శిగా ఎం. వెంకన్న, ప్రచార కార్యదర్శిగా బీ పురుషోత్తం లతో పాటు ఆరుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# బొడ్రాయి, పోతరాజు విగ్రహం ధ్వంసం.

త్రిపురారం. ప్రభాతవార్త:



మండలంలోని కంపాలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోని బొడ్రాయి శిలాఫలకం, నల్ల చెరువు మీద ప్రతిష్టించిన పో తురాజు విగ్రహన్ని ధ్వంసం చేశ నట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామం నడిబొడ్డున ఏర్పాటు చేసిన బొడ్రాయి( నాభి శిల) యంత్ర శిలాఫలకం తో పాటు, పోతురాజు విగ్రహాలను ధ్వంసం చేసిన విషయం తెలుసుకొని గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆనవాళ్ళ అన్వేషణ కొరకు సీసీ ఫుటేజ్ లను పరిశీలించినప్పటికీ అనుమానస్పద వ్యక్తులపై స్పష్టత రాలేదని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా లో తాత్కాలిక అంతరాయం

త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని కామారెడ్డి కూడా విద్యుత్ ఉపకేంద్రం లో నిర్వహణ మరమత్తు ల నిమిత్తం ఈనెల పాదన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ( ఆపరేషన్)ఏ ఈ అ దావత్ బాలు తెలిపారు.సోమవారం స్థానికంగా ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ ఉప కేంద్రం పరిధిలోని కామారెడ్డి గూడెం, కంపాలపల్లి, మునగ బాయిగూడెం, కొణతాలపల్లి, జి.అ న్నారం, దుగ్గేపల్లి, బృందావనపురం, మాడుగుల పల్లి మండలం లోని పూసలపాడు,లక్ష్మీపురం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వే స్తున్నందున వినియోగదారులు సంబంధిత అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిరసన

### ..మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు

మోతె .. డిసెంబర్ 9 ప్రభాతవార్త

..మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. వీరికి పి ఆర్ టి యు, యు టి ఎఫ్, డిటిఎఫ్, టి పి టి ఎఫ్, టి పి టి యు, టి పి యు ఎస్ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో పని చేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనట్లయితే నిరసన కార్యక్రమాలు



చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఆర్పి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసు, మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి లింగరాజు, నవీన్, లక్ష్మణ్, స్వప్న , వివిధ విభాగాల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తుంగతుర్తి.డిసెంబర్ 9. ప్రభాతవార్త

సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగులకునాటి పిసిసి అధ్యక్షుడు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతూ గత అసెంబ్లీఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుయితే వెంటనే సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అయిందని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ లనువెంటనే నెరవేర్చాలని సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు నాలుగో రోజు వుంటవరపు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఉద్యోగుల రెగ్యులరైజేషన్.మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు. వంటి




వాటిని వెంటనే అమలువరచాలని అన్నారు గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల లా విద్య కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకొని మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు లేనియెడలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలోవనంత. ఉపేందర్. శ్రీను. రాజేష్. నరిత. వెంకన్న.విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు

# పాలేరు వాగులో ఇసుక తోడేళ్ళు

### ఇసుకాసురులు.. కొరవడిన అధికారుల నిఘా

మోతె..డిసెంబర్ 9 ప్రభాతవార్త..

.పాలేరు వాగు అంటేనే ఇసుక వ్యాపారులకు లక్ష్మి కటాక్షం వరించినట్లే. గుట్టు చప్పుడు కాకుండా వాగులో ఇసుకను తవ్వుకొని అక్రమార్కులు లక్షలు సంపాదించుకుంటున్నారు. వాగు నిండుగా పారితే రైతుల ఆనందం అనే మాట దేవుడెరుగు....కానీ ఇసుకాసురులకు మాత్రం లక్ష్మీ దేవి కాసులు కురిపించినట్లే...ఇసుక తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు ...మోతె మండలంలో ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలు చందంగా సాగుతోంది. మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు పాలేరు వాగులో చేరిన ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది . మండలం లో కూడలి, రంగాపురం తండా, రావికుంట తండా, నరసింహపురం, ఉర్లుగొండ, తుమ్మగూడెం అన్నారిగూడెం గ్రామాల





వెంబడి పాలేరు వాగు ప్రవహిస్తుంది. పాలేరు వాగు సుమారుగా 10 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పాలేరు వాగులో నీరు ఉన్నప్పటికీ కొన్ని మీటర్లు నీట మునిగి తెప్పల సహాయంతో ఇసుకను అడ్డెలుగా పోసి ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లు లేకపోవడంతో అక్రమార్కులకు కలిసివచ్చింది. రాత్రి 8 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు ట్రాక్టర్లను గ్రామాల మీదుగా నడపడంతో శబ్దానికి నిద్ర పట్టడం లేదంటూ ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లతో గ్రామాల్లోని రహదారులు ఛిద్రమవుతున్నాయని జనం గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారే కరవయ్యారు. మండలంలో నిత్యం వందకు ట్రాక్టర్ల తో ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతూ అక్రమార్కులు రూ.లక్షల్లో దండుకుంటున్నారు. ఉర్లుగొండనర్సింహపురం గ్రామాల మధ్య రూ.2 కోట్లతో నిర్మించిన వంతెన కింద భాగంలో జోరుగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. దీంతో వంతెన సామర్థ్యానికి ముప్పు పొంచి ఉంది. ఇసుక తవ్వకంతో వంతెన పిల్లర్లు బలహీనపడి ఉధృతంగా వరదలు వచ్చినప్పుడు వంతెనకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రవాణా దూరాన్ని బట్టి రూ.5 వేల నుంచి రూ.7వేలు వరకు ఆర్జిస్తున్నారు. వాగులో ఉన్న ఇసుక నిల్వలను తవ్వడం వల్ల మండలంలో అనేక గ్రామాలకు భూగర్భజలాలు అందనంత లోతుకు వెళ్లి తద్వారా సాగునీటి లభ్యత కరవయ్యే ప్రమాదముంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానిక ప్రజలు, రైతులు కోరుత ున్నారు...అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకు ంటాం.......తహసిల్దార్ సంఘమిత్రప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సంఘమిత్ర అన్నారు. పాలేరు వాగులో ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని, అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరించిన విగ్రహం

## తెలంగాణ తల్లి కాదు సోనియా గాంధీబొమ్మ

తుంగతుర్తి.డిసెంబర్ 9. ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన విగ్రహం తెలంగాణ తల్లి కాదు సోనియా గాంధీ బొమ్మ అని మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర హీను డు అవుతాడని అన్నారు గతంలో పూటకు ఒక పార్టీ మార్చి చరిత్ర రేవంత్ రెడ్డి దేనని నాడు సోనియాగాంధీని బలిదేవత అని తిట్టిన ముఖ్యమంత్రి నేడు ఆమె ప్రసన్నం కోసమే సోనియా రూపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం మార్పు జరిగిందని అన్నారు. సీఎం పదవిని కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ ప్రసన్నం కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలే తిరుగుబాటు చేస్తారని అన్నారు మళ్లీ కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు

## 60 సంవత్సరాల తెలంగాణ కలను నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ

తుంగతుర్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



60 సంవత్సరాల తెలంగాణ కలను సహకారం చేసిన అమ్మ తమూర్తి, తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగలు గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల కోసం పనిచేస్తుందని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పాలన కొన సాగుతుందని అన్నారు అనంతరం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొమ్ము జోహార్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు పులి సత్తమ్మ, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సగ్గం నరసయ్య, భూక్య మధు నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బోయిన అజయ్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ బొంకూరి రంజిత్,మిట్ట గడుపుల అనుక్, కలకోట్ల మల్లేష్, దేవరపు రమేష్, టైగర్ వెంకన్న,కటకం వెంకటేశ్వర్లు, రామడుగు నవీన్,మంగళపల్లి నాగరాజు, బొంకూరి నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్.

.మోతె...డిసెంబర్ 9 ప్రభాతవార్త.



.పెండింగ్ బిల్లులు చెల్లించాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లకుండా మండలంలో అయా గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. అప్పులు చేసి గ్రామాలాభివృద్ధికి పనులు చేపట్టి పూర్తి చేశామని, అభివృద్ధికి పాటుపడితే అప్పుల్లో కూరుకుపోయామని పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు. మాజీ సర్పంచులు పొనుగోటి నరసింహారావు, గుగులోత్ శంకర్ నాయక్, శ్యామలైటి కోటేష్, భూక్య గాంధీ, భుక్య బాబు మన్సూర్ , బానోతు ఝాన్సీ బాబు నాయక్, నూకల శ్రీనివాస్ రెడ్డి, ఏపూరి వీరస్వామి, తదితరులను ముందస్తు అరెస్ట్ చేశారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించుకోవడం శుభసందర్భం

## -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ సెషన్ మొదటి రోజు తెలంగాణ రాష్ట్రంలోని రూ.4కోట్ల ప్రజల కలను సాకారం చేసిన సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా, అదేవిధంగా తెలంగాణ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్న సందర్భంగా మాట్లాడారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. డిసెంబర్ 9 అంటేనే తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది ఆకాంక్ష నెరవేరిన రోజు అని, 60 సంవత్సరాల పోరాటం, నాలుగు కోట్ల ప్రజల కలను నెరవేర్చినటువంటి సోనియమ్మ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలేరు నియోజకవర్గం ప్రజల తరఫున సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వాలు తెలంగాణ తల్లిని తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విస్మరించాయన్నారు. ఇప్పుడు రూపొందించిన తెలంగాణ తల్లి పై కూడా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని వారికి ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా బుద్ధి రావడం లేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దయ దక్షిణాల మీద అ ధికారంలోకి వచ్చి ఈరోజు సోనియమ్మ జన్మదిన పుట్టినరోజులు సందర్భంగా అసెంబ్లీ రాకపోవడం నిజంగా కూడా



ఇది దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం సోని యా గాంధీ వల్లనే వచ్చిందని గత ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడి ఇప్పుడు సభకు రాకపోవడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలు చేయని అభివృద్ధి ఒక సంవత్సరంలో చేసి చూపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి,మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 10 నుండి సీఎం కప్ క్రీడోత్సవాలు.

*రాజాపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ప్రజా విజయోత్సవాలలో మండల స్థాయి క్రీడలలో భాగంగా ఈనెల 10వ తేదీ నుండి 12 వ, తేదీ వరకు మూడు రోజులు మండల స్థాయి క్రీడలు నిర్వించ ఉన్నట్లు ఎంపీడీవో, సీఎం కప్ 2024 మండల చైర్మన్ నాగవేణి తెలిపారు. సోమవారం ఆమె ఎంఈఓ చందా రమేష్ తో కలిసి విలేకరులకు వివరాలు చెప్పారు. రాజపేటలోని గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో ఈ క్రీడలు జరుగుతాయి అన్నారు. మంగళవారం మొదటి రోజు పురుషుల విభాగములో , రెండవరోజు మహిళల విభాగంలో క్రీడలు, మూడవ రోజు మహిళలకు, పురుషులకు వేరువేరుగా అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు. క్రీడాకారులు ఈ విషయాన్ని గమనించి ఉదయం 9:00 గంటలకు గురుకుల కళాశాలలో రిపోర్టు చేయాలని కోరారు. సిఎం కప్ 2024 వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న కాపీ ను చూపించి ఆటలలో పాల్గొనాలని కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల కు ప్రజలు సహకరించాలి

*ప్రభాత వార్త డిసెంబర్ 9*



శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహ , ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆర్ ఎ ఎఫ్ ఎ డి సి పి వినోద్ గోపి అన్నారు.ఆయన సోమవారం డి సి పి రాజేష్ చంద్ర,ఎ సి పి రమేష్,సి ఐ కొండల్ రావుల ఆదేశాలతో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి గ్రామ పంచాయతీ వరకు సి ఆర్ పి ఎఫ్ మరియు రాపిడ్ ఆక్షన్ పోర్స్ తో కవాతు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి గొడవలు జరిగిన తమకు 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని,మత పరమైన గోడవలు జరుగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్బంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కళాజాత బృందం ఈ నెల 4నుండి 10వరకు యాదాద్రి భువనగిరి జిల్లా లో పర్యటించి ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ ఇన్స్పెక్టర్ లు పి ఎస్ పూజారి ,బి రాజు,సబ్ఇన్స్పెక్టర్ లు నరసింహులు,చందు,మోటకొండూర్ ఎస్ ఐ పాండు,ఎ ఎస్ ఐ లింగం గౌడ్ ,ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగని సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు

*ఆలేరు డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణ కేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ వినోద్ గోపి ఆధ్వర్యంలో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కవాతు నిర్వహించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రజనీకర్ పోలీసులు పాల్గొన్నారు



## జీవశాస్త్రం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందుతాయి

*తుర్కపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



జీవశాస్త్రం ద్వారా పిల్లల్లో శాస్త్రీయ వైఖరులు పెం పొందుతాయని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల ప్రధ ానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, మండల విద్యాధికారిని మాలతి అన్నారు. సోమవారం తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి జీవశాస్త్రం ప్రతిభ పరీక్షలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టాలెంట్ టెస్ట్ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగి మరింత విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని తన నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. ఇలాంటి ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్న జీవశాస్త్ర ఫోరం బాధ్యులను అభినందించారు. నిర్వహించిన ప్రతిభ పరీక్షలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో వాసాలమర్రి కి చెందిన క్రాంతి ప్రధమ స్థానం, తుర్కపల్లి కి చెందిన ఉదయ్ కుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలుగు మీడియం విభాగంలో వీరారెడ్డి పల్లి కి చెందిన కీర్తన ప్రధమ స్థానం, దత్తాయ పల్లి కి చెందిన స్రవంతి, రేష్మ ,ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రధమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాశెట్టి విష్ణు, ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం, లక్కు సుజాత, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ బాబు, రాజశేఖర్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో పక్కదారి పడుతున్న పౌష్టికాహారం

### హాజరైన విద్యార్థుల, హాజరు పట్టికలో భారీ వ్యత్యాసం

*.ఆలేరు డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఆలేరు మండలం బహదూర్ పేట అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారము పక్కదారి పడుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. సోనియా గాంధీ జన్మదినం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేయడానికి వెళ్లిన సమయంలో హాజరు పట్టికలో 16 మంది హాజరైనట్లు నమోదు ఉండగా అయిదుగురు మాత్రమే విద్యార్థులు ఉన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా చర్చించారు. దింతో ఇట్టి విషయాన్ని విలేఖరుల దృష్టికి తీసుకెళ్లారు.. ఐ సి డి ఎస్ సూపర్వైజర్, సిడిపిఓ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ తంతు ఎన్ని రోజుల నుండి జరుగుతుందోనని నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాల లక్ష్యం బహదూర్ పేటలో నెరవేరడం లేదని అన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..

*. ఆలేరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

ఆలేరు మునిసిపాలిటీ ఆరో వార్డు బహుదూర్ పేటలో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం శ్రీరామ్ రెడ్డి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్ధిరాజు,కమ్మంంపల్లి శ్రీరాములు, సిద్ది మల్లయ్య, లక్ష్మణ్, రాములు, కూళ్ల నర్సింహులు , సిద్ధులు, సత్తయ్య, జహంగీర్, శ్రీరాములు, శేఖర్, ప్రకాష్ రాజేష్,వెంకటేష్, రంజిత్,అబ్బులు, వినయ్, కార్తీక్, పవన్, పాల్గొన్నారు




## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుర్కపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చౌక్ల తండా మాజీ సర్పంచ్ సరితా రామోజీ నాయక్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, జ్యోతి భాస్కర్, లలితా దేవేందర్, అమలా బాలకృష్ణ, లలితా శ్రీనివాస్, సురేష్ ఉన్నారు

## సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలి

*రాజాపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త.*

సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించాలని నర్సాపురం తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర సర్పంచుల తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ లను ఎక్కడి కక్కడ అరెస్టు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా నర్సాపూర్ మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు ధర్మేందర్ సింగ్, చెరుకు విజయ కనకయ్య లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సంఘీభావం తెలుపుతూ జిల్లా ప్రజా ప్రతినిధుల అధ్యక్షుడు బొంగోని ఉప్పలయ్య గౌడ్ నర్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సర్పంచులను అరెస్ట్ చేయడం ఖండిస్తూ పెండింగ్ బిల్లు ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం విడుదల చేయాలని కోరారు.

## బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని సిద్దులగుట్టలో ప్రత్యేక పూజలు

*రాజాపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త*



ఓబీసీ సెల్ రాజపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం చల్లూరు స్వాములతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ సోనియాగాంధీ జన్మది నం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కి మంత్రి పదవి ఇవ్వాలని సిద్దులగుట్టలో సిద్దేశ్వర స్వామి టెంపుల్ లో శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసారు ,ఈ కార్యక్రమంలో శాగ నవీన్ బొంత రాజు వంశి చందర్ రెడ్డి ,నరసింహ రమేష్ భాస్కర్ ,కరుణాకర్ ,పవన్ అనిల్ కుమార్ వెంకటేష్ ,శివ మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన ప్రసాదం

*ఆలేరు, నవంబర్ 9 ప్రభాతవార*

_ఆలేరు పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గత 25 తారీకు నుండి 45 రోజులపాటు అయ్యప్ప మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రసాదం అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ మొరిగాడి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సోమవారం ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ మల్లికార్జున ఆగ్రో కాటన్ ఇండస్ట్రీ మేనేజింగ్ పార్ట్నర్ మొరిగాడి సునీత మల్లేష్ దంపతులు సోమవారం స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# గ్రామీణ రహదారులు బాగు చేయాలని సిపిఎం నాయకుల నిరసన

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న గ్రామీణ రహదారులను వెంటనే బాగు చేయాలంటూ హుజూర్ నగర్ మండల సిపిఎం కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. మండలంలోని లక్కవరం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లు బాగు చేయాలంటూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ మండలంలోని అనేక గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారయ్యాయని తెలిపారు. గత కొన్ని నెలలుగా రోడ్లు బాగా దెబ్బతిన్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వెంటనే అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ మండలంలోని లక్కవరం గ్రామం



నుంచి శ్రీనివాసపురం గ్రామానికి వెళ్లే రహదారి దారుణంగా తయారైందని రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు.. రైతులు ధాన్యం బస్తాలతో తీసుకు వెళ్తున్న ట్రాక్టర్లు గుంతలో నుంచి వెళ్ళినప్పుడు ధాన్యం బస్తాలు కింద పడిపోతున్నాయని దీంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సైదమ్మ, బొమ్మగాని సైదులు, తంగెళ్ళ గోపరాజు, కట్ట కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభా పోటీ పరీక్షలు

**నేరేడుచర్లడిసెంబర్9ప్రభాతవార్త**



తెలంగాణ జీవశాస్త్రఫోరం ఆధ్వర్యంలో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పదవతరగతి విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభాపరీక్షపోటీ పరీక్షలు నిర్వహించారు, ఈ ప్రతిభ పరీక్ష పోటీలో ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమస్థానం రామాపురం గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జి రాజేష్, ద్వితీయ స్థానాన్ని దిర్శించర్ల ఉన్నత పాఠశాల విద్యార్థినీ డి ప్రణవి, తెలుగు మీడియం లో ప్రథమస్థానం జి రాకేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంట్ల ద్వితీయస్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడారం విద్యార్థిని ఎం శాలిని లు సాధించగా విజేతలకు మండల విద్యాధికారి పి సత్యనారాయణరెడ్డి, నేరేడు చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు బట్టు మధు ప్రశంసా పత్రాలు, జ్ఞాపకాలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ షౌరీ ఎం జానకి రాములు ఎన్ విజయ్ కుమార్ రామానుజన్ సైదయ్య కవిత రంగారెడ్డి గోవిందరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి పోటీలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

**హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 9, ప్రభాతవార్త**

హుజూర్ నగర్ మండల స్థాయిలో జరిగిన పోటీలో హుజూర్ నగర్ పట్టణ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభతో రాణించారు.సోమవా రం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ లో నిర్వహించినమండల స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో మోనిక, త్రిష లు మొదటి బహుమతి పొందగా అదేవిధంగా తెలుగు మీడియం లో అఖిల, మానస లు రెండో బహుమతిని పొంది తమ సత్తా చాటారు . ఇటీవల జరిగిన మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడి యం విద్యార్థులు మొదటి బహు మతి, తెలుగు మీడియం విద్యార్థినులు ద్వితీయ బహు మతి పొందారు .ఈ సందర్భంగా బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ అభిలాష ,గ్రేస్ మేరీ లను పాఠ శాల ప్రధానోపాధ్యాయులు జయప్రద తోటి సహో పాధ్యాయు లు అభిన ందించారు. కాగా బయో సైన్స్ మొదటి బహుమతి పొందిన విద్యార్థులు ఈ నెలలో జిల్లా స్థాయిలో నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు.




# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**నేరేడుచర్ల, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**

తెలంగాణ సమగ్ర శిక్షా అభియాన్ లో పని చేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమ బద్ధీకరించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేరేడుచర్లలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో ఉద్యోగాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పే స్కేల్ అమలు చేయాలన్నారు. మహిళలకు ప్రసుతి సెలవులు కేటాయించడంతో పాటు రెగ్యూలర్



చేయాలన్నారు. కార్యక్రమంలో యంఐ ప్రతాప్, సీఆర్ పిలు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, పద్మ, నాగేందర్, నాగేష్, శ్రీనివస్, కోటమ్మ, విజయ, సబియా, భాస్కర్ , బీఆర్ఎస్ నాయకులు జిలకర రామస్వామి, పల్లెపంగ నాగరాజు, హుస్సేన్, నగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల రిలే దీక్షలుమద్దతు

**హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 9, ప్రభాతవార్త,**



హుజూర్ నగర్ మండల వనరుల కేంద్రం ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న ఎమ్ ఐ ఎస్, ఎల్ డి ఏ, ఐ ఈ ఆర్ పి లు, సి ఆర్ పి లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ లు మో నంజర్ చేస్తున్న రిలే దీక్షలు సోమవారానికి మూడో రోజు చేరుకున్నాయి. ఈ దీక్షలను సోమవారం పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలిపి వ మా ట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ లో ఇరవై సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న అందరు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారి సందర్భంగా కోరారు., ఈనిరాహార దీక్షకు మద్దతు ఇచ్చిన వారిలో మండల విద్యాధికారి సైదా నాయక్ , గజిటేడ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస్,మండల నోడల్ అధికారి బీరేల్లి శ్రీనివాస రెడ్డి, మండలాల్లోని ఉపాధ్యాయ సంఘా లైన పి ఆర్ టి యు సంఘ నాయకులు శ్రీనివాస్,వెంకటయ్య, శ్రీనివాస్ రాజశేఖర్ రెడ్డి, కాంత్,,వెంకటేశ్వర్లు,నరసింహారావు శ్రీనివాస్,గోవింద్ సి ఆర్ పి లు సైదులు,బ్రహ్మం,రమేష్, ఎల్ డి ఎ అబ్దుల్ అలీం, ఎం ఐ ఎస్ సమీనా, పి టి ఐ లు కామల్ల రాజు, పాశం శేఖర్,రవి,లక్ష్మి, ఉషా రాణి,మున్ని బేగం,విజయ లక్ష్మి,బాల సైదులు,నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేవ అందించడమే లక్ష్యం

**గరిడేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**

రైతాంగానికి అందించడమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని గడ్డిపల్లి రైతు సహకార సంఘం అధ్యక్షులు గంటా సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల లో భాగంగా సోమవారం సంఘం కార్యాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తున్నామని తెలిపారు రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడమే కాక తక్కువ ధరలో అందిస్తున్నట్లు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బోనసును కూడా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సహకారంతో సంఘం పరిధిలోని రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను



అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు 26 మంది రైతులకు 17 లక్షల 61 వేల రూపాయలు రుణమాఫీ కింద అందించడం జరిగిందన్నారు. రైతులకు కావలసిన వనరులను సమకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదట గడ్డిపల్లిలో రైతు సహకార సంఘాన్ని స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులు అయిన స్వర్గీయ డాక్టర్ గంటా గోపాల్ రెడ్డి కి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శానం వీరభద్రయ్య, డైరెక్టర్లు దొంగరి భద్రయ్య, బచ్చు కృష్ణయ్య, సంఘం సీఈవో బచ్చు సైదయ్య సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమాలు కమ్యూనిస్టులకే సాధ్యం

**హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 09,ప్రభాతవార్త:**

ప్రజాఉద్యమాలు కమ్యూనిస్టులతో నే సాధ్యమయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు.కమ్యూనిస్టుల శతాబ్ది ఉత్సవాల కరపత్రాన్ని సోమవారంవేపల సింగారం గ్రామంలో ఆవిష్కరించి ఆయన పంపిణీ చేశారు.ఈ నెల 30 న నల్గొండ ఎన్ జి కళాశాలలో జరిగే బహిరంగ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.దేశంలో ప్రజా సమస్యలు ఎప్పుడు ఉత్పన్నమైనా చట్ట సభల్లోనూ,ప్రజా క్షేత్రంలోనూ పోరాడిన చరిత్ర తమదేనని అన్నారు.సా ్వతంత్య పోరాటంలో పార్టీ పాత్రను వివరిం చార .రైతులు,కా ర్మికులు,విద్యార్థుల పోరాటాలతో పార్టీ పునాదులు బలపడ్డాయని ,తెలంగాణ విముక్తిలోనూ వారి పాత్ర గొప్పదని తెలిపారు.నల్గొండ బహిరంగ సభకు తరలిరావాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శి ముడెం ధనరాజ్ రెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శి గుజ్జుల శంభిరెడ్డి,భవన నిర్మాణ కార్మిక నాయకులు కామల్ల ఆనంద్,జాన్,కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి, డిసెంబర్ 09 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీన రసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**గరిడేపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**



:సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు వై శైలజ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయంలో మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని మండలంలోని గరిడేపల్లి కీత వారి గూడెం గడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వివిధ పాఠశాలల చెందిన ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల క్రమబద్ధీకరణను చేపట్టాలని ఆమె కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఎస్ఎస్ఎ ఉద్యోగులందరూ తప్పక హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల సిఆర్పిలు, సిఆర్టి లు, పిటిఐ లు, ఐఈఆర్పి లు, పాల్గొన్నారు.

# రెవిన్యూ ఉద్యగుల సమస్యల పరిష్కారమే టిజిఆర్‌ఎస్‌ఎ లక్ష్యం

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

రెవిన్యూ ఉద్యగుల సమస్యల పరిష్కారమే తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ లక్ష్యమని టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన చౌటుప్పల్ అదనపు గిర్దవరి బాణాల రాంరెడ్డిని సోమవారం రెవిన్యూ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విధ్వంసమైన రెవిన్యూ వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలిపారు. రెవిన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో ఉద్యోగుల సంఖ్య తగ్గి, పనిభారం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిల్లో పరిష్కరించాల్సిన రెవిన్యూ సమస్యలను గత ప్రభుత్వం రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిందన్నారు. గ్రామ స్థాయిలో రెవిన్యూ అధికారి లేకపోవడం వల్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటి పరిరక్షణ



కోసం, ప్రజలకు రెవిన్యూ శాఖను చేరువ చేయడం కోసం కొత్త రెవిన్యూ చట్టం తీసుకువస్తున్నారన్నారు. ఈ చట్టాలను టిజిఆర్ఎస్ఎ స్వాగతిస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంఆర్ఐ సుధాకర్‌రావు, రెవిన్యూ అధికారులు శర్మ తదితరులున్నారు.

# మోడీ సంక్షేమ పథకాలను బూత్ స్థాయిల్లోకి తీసుకెళ్లాలి

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

దేశంలో మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయడంలో బూత్ కమిటీలు కీలకంగా వ్యవహరించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన బూత్ కమిటీల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీల్లోని 307 పోలింగ్ బూతుల్లో బూత్ కమిటీల ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారని, మరింత ఉత్సాహవంతులుగా ముందుకు సాగాలన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో సైతం బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. నల్లగొండ సంస్థగత ఎన్నికల అధికారిగా కట్ట సుధాకర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, దూడల బిక్షం, జక్కలి రాజు, కాసాల జనార్ధన్‌రెడ్డి, రామనగోని శంకర్, గుజ్జుల



సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి, దర్శనం వేణు, బొడిగె అశోక్, కోమటి వీరేశం, పిట్టల శ్రీనివాస్, సోమ నర్సింహ, బచ్చనగోని దేవేందర్, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, పెంబర్ల జానయ్య, పందుల సత్యం, ముదిగొండ ఆంజనేయులు, దాచేపల్లి నరసింహ, రాజేందర్ నాయక్, రావుల ఎల్లప్ప, భిక్షపతి, పబ్బు వంశీ తదితరులున్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో

## ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష

మాడుగులపల్లి డిసెంబర్ 9 ప్రభాతవార్త :

పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సి,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జిల్లా నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోఉన్న ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని, ప్రతీ గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను



బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ 5 పథకాలకు పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షిరాం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య కోక్స్వినర్స్ మట్టయ్య, క్రాంతి కుమార్ మండల నాయకులు శివ,వెంకటేష్, ఆదర్స్,సందీప్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లిలో సమగ్ర శిక్ష

## ఉద్యోగుల రిలే నిరహార దీక్ష

మాడుగులపల్లి డిసెంబర్ 09 ప్రభాత వార్త :

విద్యా శాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు పద్దతి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పే స్కెల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి 10లక్షల జీవిత భీమా, 10 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాలలో వేయిటేజ్ ఇవ్వాలని మాడుగులపల్లి మండల ఎమ్ఆర్సి భవనం నందు మూడవ రోజు రిలే నిరాహార దీక్ష లో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేశారు. పి టీ ఐ లకు, 12 నెలల జీతం ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి, రీ ఎంగేజ్ విధానాన్ని ఎత్తి వేయాలన్నారు.మద్దతుగా, మండల ఎంఈఓ వెంకటమ్మ, యుటీఎఫ్, పి ఆర్‌టీయు నాయకులు. మద్దతు తెలుపగా, ఎస్ ఓ సునీత, ఎమ్ఐ ఎస్ ధనలక్ష్మి, సిఆర్‌పిలు, వెంకన్న, యాదగిరి, పి జి సిఆర్‌టీ, సాహితి, సి ఆర్ టీ శ్రీదేవి, చంద్రిక, రమణమ్మ, రాసి, పిటీఐ సైదులు. మొదలగు వారు పాల్గొన్నారు.



# రాయల్ యూత్ కమిటీ అధ్యక్షునిగా ఎండి.యూనిస్

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని బంగారిగడ్డ ప్రాంతానికి చెందిన రాయల్ యూత్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎండి.యూనిస్, ఉపాధ్యక్షులుగా ఎస్‌డి.సమీర్, ఇమ్రాన్, కార్యదర్శిగా ఎండి.ఫరోద్దీన్, కోశాధికారిగా ఎస్.అలీమ్‌లు ఎన్నికయ్యారు. నూతన కమిటీని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అభినందించి ఘనంగా సత్కరించారు. కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, ఎండి.అబ్దుల్లా, ఎస్‌డి.చోటేబాబా, ఎండి.హన్నుబాయి, ఇబ్రహీం, కరీం, రషీద్, జమీర్, యూసుఫ్, జానీ, దస్తగిరి, ఇస్మాయిల్, ఎండి.హసం, వి.సాయి, షాఫి, సమద్ తదితరులున్నారు.

# మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

పెండింగ్ బిల్లుల విడుదల కోరుతూ మాజీ సర్పంచులు అంద ోళనకు పిలుపునిచ్చిన నేపథ ్యంలో సోమవ ారం మిర ్యాలగూడ మండల పరిధిలోని మాజీ సర్ప ంచులను మిరా ్యలగూడ రూరల్ పోలీసులుముందస్తు అరెస్ట్ చేశారు. బారెడ్డి అశోక్‌రెడ్డి, సైదానాయక్‌లు మాట్లాడుతూలక్షలాది రూపాయలు అప్పు చేసి అభివృద్ధి పనులు చేశామని, ఏండ్ల తరబడి బిల్లులు చెల్లించక పోవడం శోచనీయమన్నారు.బిల్లులు విడుదల చేయాలని కోరారు. మాజీ సర్పంచులు అంబటి వీరారెడ్డి, సూర్యనాయక్, శంకర్‌నాయక్, దుగ్యాల వెంకన్ననాయక్, నాయకులు మద్దెల విక్టర్, దుగ్యాలశ్రీనివాస్, ఎలకాని రమణ, సైదానాయక్‌లున్నారు.

# చౌటుప్పల్ వార్త

## యువజన్ నాయకులు సైనికుల్లా పనిచేయాలి

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఇటీవల వెలువడిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో మండల యూత్ అధ్యక్షునిగా విజయం సాధించిన రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి యూత్ కమిటీల ప్రతినిధులను సోమవారం ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్, నియోజకర్గ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు తూర్పునూరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులు చింతల రాజు, కంచరకుంట్ల రాంరెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, మొగుదాల రమేష్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్, దేప రాజు, చింతల సాయిలు, గోశిక వినయ్‌కుమార్, శ్రీహరి, సామకూర యాదయ్య, లింగస్వామి, రఫి, మాదగోని శేఖర్, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, కొంతం బుచ్చిరెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దండుమల్కాపురంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా 15వ రోజు సోమవారం దేప శ్యామ్‌సుందర్, మీసాల రవి, నెల్లికంటి హరిప్రసాద్, ముదిగొండ మహేష్‌లు అన్నదానం చేశారు. సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అంజయ్య, ఆకుల ఉప్పలయ్య, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, నార్లకొండ ఐలయ్య, మీసాల గోపాల్, ఏదరి లింగస్వామి, ఎల్లంకి రమేష్‌చారి, నార్లకొండ శ్రీశైలం, నెల్లికంటి సందీప్, పల్లెకాడు దర్శన్, ఆనగళ్ల సంజీవ, దోనూరి మల్లారెడ్డి, బుర్ర శివ, దౌడి లింగస్వామి, చింతపల్లి రాజశేఖర్, ప్రకాష్, మహేష్, సోమరాజు, వెంకటేశం తదితర అయ్యప్ప భక్తులు తదితరులున్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లిలో భక్తుల పాలిట కొంగు బంగారమై భక్తుల కోరికలు తీర్చుతున్న శ్రీశ్రీశ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధిలో భాగంగా సోమవారం మున్సిపల్ నిధుల నుంచి ఆలయ వెనుక భాగంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, మాజీ సర్పంచు దైద జగన్మోహన్‌రెడ్డి, కొండూరు వెంకన్న, ఆలయ చైర్మన్ రావుల స్వామి, రజక సంఘం అధ్యక్షులు కేతరాజు గోపాల్, అచ్చయ్య, నర్సింహ, సామకూర రాజయ్య, యాదయ్య, కేతరాజు రామదాసు, శేఖర్, హరీష్, సామకూర రాజయ్య, దోసపాటి సాయిలు తదితరులున్నారు.



## సంక్షేమ పథకాలను అందేలా చూస్తాము

రామన్నపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు



నోముల లింగయ్య కూతురు నోముల అనూష వివాహం సందర్భంగా టి పి సి సి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అందించిన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ వారి కుటుంబానికి అందజేశారు. ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అనూష కు అందేలా చూస్తానని కొండేటి మల్లయ్య భరోసా ఇచ్చినట్లు జమీరుద్దీన్ ఈ సందర్భంగా తెలిపారు ఆయన వెంట పలువురు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఎస్ఎల్ఎన్ఎస్ విద్యార్థులు

భువనగిరి రూరల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన ఇంటర్



కళాశాల వాలీబాల్ ఎంపికలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహాస్వామి కళాశాల విద్యార్థులు సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. కేరళ రాష్ట్ర ంలో జరుగు సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు భువనగిరి కళాశాలకు చెందిన ఎం.సాయి తేజ, టి. మహేష్, మచ్చగిరిలు ఎంపికయ్యారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి. ఎన్.వంశ తిలక్ తమ చరవాణి సందేశంతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులను, శిక్షణ అందించిన వ్యాయామ అధ్యాపకుడు పాండురంగం ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంజి రమేష్ లు సోమవారం కళాశాల ఆధ్వర్యంలో సన్మానించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు, డిసెంబర్ 09 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి టపాసులు కాల్చి, ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబేద్కర్, నాయకులు నేరటి కుమార్, గూడెపు పాండు, గూడెపు నాగరాజు, చెదె మహేందర్, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదు...

### ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి

వలిగొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త:

విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి విద్యార్థులకు సూచించారు. సోమవారం ప్రభుత్వ




వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ అధ్యక్షతన నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్, గుట్కా,సిగరెట్,మద్యం వంటి మాదకతవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థినిలు ఆకతాయిలకు దూరంగా ఉండి ఎవరైనా ఆకతాయిలు ఎదురుపడితే 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు శ్రీరాములు, హనీష్, మురళి, విజయ్, స్వప్న, సైదా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

ఆత్మకూరు ఎం డిసెంబర్ 9 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కూరెళ్ల అనిల్ అనిత దంపతులు వారి నివాసంలో తోర్పునూరు.పాండు గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజను నిర్వహించారు.రంగు రంగుల పువ్వులతో అందంగా అలంకరించిన మండపంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి, అమ్మవారిని ప్రతిష్టించి అష్టోత్తరాలతో కనుల పండుగగా పూజలను నిర్వహించారు.అయ్యప్ప స్వామికి గంధం,కుంకుమ,విభుది, నెయ్యి,పంచామృతాలతో అభిషేకాలు చేసి అంతరం కన్నెస్వామి కె.అనిల్ తో 18 మెట్లను వెలిగించారు. శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం లో మాలధారణ స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గురు స్వాములు దాచ.రమేష్ గురుస్వామి, సత్యనారాయణ గురుస్వామి, గంధం.వెంకన్న గురుస్వామి,దాచ.గణేష్ గురుస్వామి,బొంత.అంజయ్య గురుస్వామి, యాస.కిరణ్ గురుస్వామి, స్వాములు ఎం.నవీన్, ప్రశాంత్ రెడ్డి, మత్స్యగిరి, ప్రశాంత్ , నవీన్ ,వినయ్, అనిల్, మనీ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు వేయాలని కదం తొక్కిన కామ్రేడ్స్

### మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు రోడ్డు వేయాలని సిపిఎం నాయకుల పాదయాత్ర

రామన్నపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని మునిపంపుల గ్రామం నుండి లక్ష్మాపురం వరకు బి బి .టి రోడ్డు ఏర్పాటు చేయాలని పల్లెపహాడ్ వరకు అస్తవ్యస్తంగా ఉన్న గుంతలను పూడ్చి నూతన రోడ్డును వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మునిపంపుల నుండి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు ముని పంపుల సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో



కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు ఉన్న మట్టి రోడ్డు వర్షం వస్తే చిత్తడి చిత్తడిగా మారి ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయని తెలిపారు. నిత్యం వందలాది వాహనాలు వేలాది మంది ప్రయాణికులు రైతులు వ్యవసాయ కూలీలు గీతా కార్మికులు మత్స్యకారులు ముఖ్యంగా అణాధికారంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న బోటిమీది గూడెం లో నివాసం ఏర్పరచుకొని జీవనం గడుపుతున్న ఆ ప్రజానీకానికి ఈ రోడ్డు వల్ల దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన వివరించారు. ఈ రోడ్డు ఆద్యాంతం గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనం పోలేని పరిస్థితి కారులు ఇతర వాహనాలు ఇక్కడ ఉన్న రేగడి బురదకు కనీసం కదిలే పరిస్థితి ఉండదని, నిత్యం పాఠశాల వెళ్లే విద్యార్థులు చెప్పులు చేతిలో పట్టుకొని బురదలో దిగి నడుచుకుంటూ పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. కనీసం అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి అలాగే పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కూడా చేపట్టలేని విధంగా ఈ రోడ్డు పరిస్థితి ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగుపరచాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, పంచాయతీరాజ్ సబ్ డివిజన్లో వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మాజీ ఎంపీటీసీ మేకల కృష్ణ, తలుపునూరి శ్రీనివాస్ నోముల రమేష్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి జితేందర్ తలుపునూరి చంద్రశేఖర్ బూడిద బిక్షం ఉంద్రాతి నరసింహ జంపాల ఉమాపతి పులివలుపుల నాగార్జున మేడి బాసయ్య కుక్కడపు స్వామి గంటపాక శ్రీకృష్ణ తాళ్లపల్లి హేమలత బొడ్డుపల్లి సంధ్య బూడిద లక్ష్మి ఎడ్ల ధనమ్మ అశ్విని తుర్కపల్లి నరేష్ పోగుల ఉపేందర్ జోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## సమిష్టి కృషితోనే అవినీతి నిర్మూలన

### సాధ్యమౌతుందికోడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త

భువనగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే, అవినీతి నిర్మూలన సాధ్యం అవుతుందని సామాజిక కార్యకర్త కోడారి వెంకటేష్ అన్నారు. సోమవారం "అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం" సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2023 సంవత్సరం ప్రపంచ అవినీతి సూచీ ప్రకారం 180 దేశాల్లో భారతదేశం 93 వ స్థానంలో ఉందని ఆయన అన్నారు. డెన్మార్క్ దేశం అవినీతి రహిత దేశంగా మొదటి స్థానంలో ఉండగా, న్యూజిలాండ్ మూడో స్థానంలో, సింగపూర్ ఐదో స్థానంలో ఉన్నాయన్నారు. అవినీతి అనగా కేవలం డబ్బు ఇవ్వడం ఒక్కటే కాదని, ఎవరి పని వారు సక్రమంగా చేయకపోవడం కూడా అవినీతితో సమానమని ఆయన అన్నారు. అవినీతి చాలా ప్రమాదకారి అని, అవినీతి వల్ల పేద ప్రజల జీవన ప్రమాణాలు దిగజారిపోతాని ఆయన అన్నారు. అవినీతి వల్ల దారిద్రం, వివిధ రంగాల్లో అస్థిరత, పెరుగుతుందని,మౌళిక వసతుల వైఫల్యాలు,రాజ్య వైఫల్యాలు ఏర్పడుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతాయని, జీవన ప్రమాణాల్లో నాణ్యతలు క్షీణిస్తాయన్నారు. ప్రభుత్వం లోని అన్ని విభాగాల్లో సోషల్ ఆడిట్ ను నిర్వహించాలని. ఫాస్టాక్ కోర్టులు ఏర్పాటు చేసి, అవినీతి కేసులపై సత్వర తీర్పులు ఇవ్వాలని,రాజకీయ నాయకుల అవినీతి నిరూపణ జరిగితే ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల అవినీతి నిరూపణ జరిగితే ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని,



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఏఐసిసి అగ్రనేత, తెలంగాణ అవిర్భావ కృషి ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం రాజీవ్‌భవన్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పేదలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ(బాలు), గాయం ఉపేందర్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ 2004లో ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు అవకాశం వచ్చినప్పటికీ యూపిఏను ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకత్వం సంకీర్ణప్రభుత్వాన్ని ప్రోత్సహించి ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌ను ప్రధానమంత్రి చేసి ఆర్థిక సంస్కరణలను బలోపేతం చేసిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం అవిర్భావానికి కృషి చేసి గొప్ప నేత అని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రాంతీయ అసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, పైడిమర్రి నర్సింహ్మారావు, పగిడి రామలింగయ్యయాదవ్, మహబూబ్‌అలీ, సలీం, ఆరీఫ్,అజారోద్దీన్, బొంగర్ల కిరణ్, చలపతిరావు, చక్రీనాయక్, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.







అదే విధంగా సోనియాగాంధీజన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఐఎన్‌టీయుసి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఎస్‌కె చాంద్‌పాషా, అంజనేయులు, రాములు, అంబాజీ, మహబూబ్‌అలీలున్నారు.

అదే విధంగా సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి ఏరియా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్‌లున్నారు.

అదే విధంగా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సజ్జల గణపతిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, అశోక్, లక్ష్మీనారాయణ, ముత్యాల శేఖర్,సాయిబాబా, శివయ్య పాల్గొన్నారు.

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

కలెక్టరేట్ కార్యాలయం లో సోమవారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. దివ్యాంగుల దినోత్సవం లో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు అయినప్పటికీ కూడా వారు ప్రతిభలో



ముందంజలో ఉన్నారని కొనియాడారు, దివ్యాంగులు తమ ప్రతిభను చాటి వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, దివ్యాంగులు శరీర లోపమే కానీ మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులైన కానీ వారు పనిచేసిన తీరు ను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రశంసించారు . గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలలో వంద రోజులు పూర్తిచేసిన దివ్యాంగులకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా పని కల్పించిన ఏపీఓలకు, టి ఏ లకు, ఎఫ్ఏ లకు, ఈసీలకు సన్మానం ,ప్రశంసా పత్రాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వివి అప్పారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిపిఓ నారాయణరెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డిఓ సెల్ఫ్ రామ్ సురేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, డిపిఎంలు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# మన సాగర్- మెరుగైన సాగర్

పెద్దవూర, డిసెంబర్ 9 ప్రభాతవార్త

మన సాగర్ మెరుగైన సాగర్ అంటూ ఆత్మబంధు ఎప్పటికి మీతో కార్యక్రమంలో భాగంగా సోమవారం అంత్యక్రియల అనంతరం ఆత్మబంధు(భోజనాలు) బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పంపించారు. నియోజకవర్గంలో గడ్డం రామచంద్రం అనుముల గ్రామం, చింతకాయల గురవయ్య కొట్టాల, రమావత్ బిచ్చిలి సుద్దబావి తండా, రమావత్ పద్మ కుంకుడు చెట్టు తండాలకు చెందిన వారు మరణించడంతో వారి కుటుంబ సభ్యులు అంత్యక్రియల్లో పాల్గొన్న బంధువులకు ఆత్మబంధు(భోజనాలు) అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ,డిసెంబర్ 9 ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి అధికారులకు సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కోరారు. ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తు లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాల సేకరణను మొబైల్ యాప్ లో పొందుపరచడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని , జియో టాకింగ్ ద్వారా ఫోటో తీసుకోబడుతుందని తెలిపారు. గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఇంటి స్థల ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలు, ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఎటువంటి సందేహాలు వున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08685293312 ను సంప్రదించ వచ్చని కలెక్టర్ కోరారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి,డిసెంబరు 9,ప్రభాత వార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన అర్జీలను రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి జిల్లాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నా రు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 34 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నా రు. అందులో రెవిన్యూ శాఖ 22, జిల్లా గ్రామీణ అభివృద్ధి 3, జిల్లా వ్యవసాయ శాఖ 3 ఎంప్లాయిమెంట్ 2 మున్సిపాలిటీ , సర్వే ల్యాండ్ రికార్డ్, బీసీ వెల్ఫేర్, వైద్యశాఖ కు ఒక్కొక్కటి చొప్పున స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్, అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

మద్దిరాల/ డిసెంబర్ 9:ప్రభాతవార్త:



మండల కేంద్రంలో సోమవారం నాడు అఖిలభారత మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్సింగ్, అమృతమల్లు, శ్రీనివాసు, మట్టపల్లి లింగయ్య,వెంకట్ రెడ్డి,ఉపేందర్, గజ్జి ఏకన్న యాదవ్, భరత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

..మోతె.. డిసెంబర్ 9 ప్రభాతవార్త



..కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారము మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి,జిల్లా ఏ ఐ డ బ్లూ ఈ సి చైర్మన్ చిరంజీవి, మాజీ సర్పంచ్ గురజాల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ బొక్క యల్లారెడ్డి, హనుమా రెడ్డి, సామ రాంరెడ్డి,బొక్క వీరా రెడ్డి, ఐతబోయిన వెంకన్న,మహేష్,తురక వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు

## 4 వ రోజు కొనసాగుతున్న నిరాహార దీక్షలు.

తిరుమలగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త.



సమగ్ర శిక్షణ ఉద్యోగుల నిరాహార దీక్షలు సోమవారం నాటికి నాలుగు రోజు కొనసాగాయి ఈ నిరసన కార్యక్రమానికి మండల పిఆర్టియు సంఘం అధ్యక్షులు కసిరెడ్డి అశోక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి భూక్య లక్ష్మణ్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సల్ల వెంకటేశ్వర్లు, సీనియర్ పి ఆర్ టి యు నాయకులు సుందర్ సత్యనారాయణ రెడ్డిలు మరియు సంఘ సభ్యులు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నాలుగవ రోజు నిరసన దీక్షను శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు యూనియన్ ద్వారా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై, రాష్ట్ర కమిటీ ద్వారా ప్రభుత్వానికి నివేదించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మరియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సమగ్ర శిక్ష ఉద్యోగులకి 30 పి ఆర్ సి ఇప్పించడంలో ఎంతగానో కృషి చేసిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పిఆర్టియు సంఘ సభ్యులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమేష్,వెంకన్న, నరేష్, సత్యనారాయణ, స్వప్న, గిరిజ, నజీమునిసా, నీరజ, రాజీవ్, శ్యామ్ లు, రిటిటీజు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్షణ ఉద్యోగుల నిరాహార దీక్షలు

తిరుమలగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త.

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో వారిడిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న శాంతియుత రిలే నిరాహార దీక్ష, సమ్మెకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తిరుమలగిరి మండల శాఖ పక్షాన వారి రిలే నిరాహార దీక్షకు తిరుమలగిరి మండల శాఖ పూర్వఅధ్యక్షులు మరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చల్లగుండ్ల సోమన్న మద్దతు తెలియజేస్తూ వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినిరెగ్యులర్ చేయాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల సౌకర్యం కల్పించాలన్నారు సమగ్ర శిక్షలోని పిటిఐలకు 12 నెలల వేతన ఇవ్వాలి మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 ప్రసూతి సెలవులు ఇవ్వాలి 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ప్రభుత్వానికి కోరారు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి అని అన్నారు. ఈ ఈ రిలీ నిరాహార దీక్షల్లో మండల శాఖ అధ్యక్షులు జి సోమేష్ యాదవ్ స్వప్న గిరిజ నాజా మునిసా నీరజ వాణి కవిత కళావతి సునీత నరేష్ సోమేష్ రాజీవ్ శ్యామ్ పాల్గొన్నారు

## మాజీ సర్పంచుల ను అరెస్టు చేయడం అమానుషం

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 09,ప్రభాతవార్త,



గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం అక్రమం అని మాజీ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ లో అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాద్ వెళుతున్న ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లను హుజూర్ నగర్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు రాంబాబు, షేక్ అలీ పాషా, కీత ధన మూర్తి, హాలో నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

వేముల్లపల్లి. డిసెంబర్ 9 ప్రభాతవార్త

యూపీఏ చైర్ పర్సన్, ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కొరకు విద్యార్థులు చేసిన బలిదానాలకు చలించిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. ఆమె ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య డీసీసీ ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి మాజీ సర్పంచులు రెగట్టి రవీందర్ రెడ్డి నాగవెల్లి మధు మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్ ఎస్సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ గ్రామశాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న మైనార్టీ మండల అధ్యక్షుడు హాజీ వలీగీ, లీడర్ బొంగర్ల వినోద్ కాంగ్రెస్ నాయకులు బుషిరెడ్డి వెంకట్ రెడ్డి అమిరెడ్డి రాంరెడ్డి ఏలే నాగేశ్వరావు ఇరుగు ఎల్లయ్య దైద గిరి మునీర్ సోయల్ శ్రీను పగడాల వెంకన్న ఐతదితరులున్నారు.

## ఘనంగా సోనియాజన్మదిన వేడుకలు.

త్రిపురారం. ప్రభాతవార్త:

యూపీఏ చైర్ పర్సన్, ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కొరకు విద్యార్థులు చేసిన బలిదానాలకు చలించిన ఆమె ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. ఆమె ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానావత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, అంబటి రాము,చిలుముల శీను, పి.బి. రవి, కొండ భాస్కర్, సోమయ్య కూరపాటి సైదులు తదితరులున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను చౌటుప్పల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్, మండల కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఆమె చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, డిసిసి నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సీనియర్ నాయకులు గుండు మల్లయ్యగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, బొడిగె బాలకృష్ణ, బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, ఉబ్బు వెంకటయ్య, బొబ్బిళ్ల మురళి, బండమీది మల్లేశం, ఎం.శేఖర్, ఎండి.కరీం, బొంగు జంగయ్యగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నగోని అంజయ్యగౌడ్, పాశం సంజయ్‌బాబు, ఆవుల ఏసు, నర్సిరెడ్డి, కొలను శ్రీనివాస్‌రెడ్డి, చింతల సాయిలు, ఊదరి నర్సింహా, ఆవుల గణేష్, ఢిల్లీ చంద్రకళ, అందాలు, చిట్టంపల్లి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, ఎర్రగుంట వెంకటేశం, కందగట్ల చరణ్, ఎజాస్, తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన సంబరాలు

నేరేడుచర్ల డిసెంబర్ 9 ప్రభాతవార్త



ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సంబరాలను సోమవారంనేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాజీ జెడ్పీటిసి రాపోలు నరసయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు కౌన్సిలర్లు రణపంగ నాగయ్య భాష మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లసురేష్ రెడ్డి డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ రాకేష్ చౌదరి సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి మండల ఎస్సీ సెల్ నాయకుల పెద్దపంగా అజయ్ ఎస్ టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షులు కత్తి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసాక్ మాజీ ఎంపీటీసీ అమరారపు శ్రీరాములు మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు జంగిల్ వెంకటేశ్వర్లు చింతమల్ల సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం చిన్న సీతారాం రెడ్డి బెల్లంకొండ నరసింహారావు సైదులు కుంకు శ్రీనివాసరావు కొణతం ఆదిరెడ్డి గుంటూరు శ్రీనివాసరావు సంకల మద్ది లీలామణిషా రెడ్డి అనిల్ నాయక్ నూకల మధుకర్ రెడ్డి శ్రీనివాస్ కుధాటి అంజయ్య గంట సైదులు చింతలచెరువు సైదులు భారీ సోమయ్య సిద్దపంగు రామకృష్ణ బూర్గుల తండా నాయక్ నాగరాజు శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు , అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ దర్గాలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పాలకీడు డిసెంబర్ 9 ప్రభాతవార్త



తెలంగాణ్ణరాష్ట్ర ప్రదాత,భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ జన్మదినం వేడుకలు జరుపు కోవడం చాలా సంతోషకరమని,అరవై సంవత్సరాల పోరాటం, నాలుగు కోట్ల ప్రజల కలలను నెరవేర్చిన సోనియమ్మ కు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ తరపున జాన్ పాక్ షాహిద్ బాబా గారిని వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేసి కార్యకర్తలు, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేశామన్నారు, పుట్టినరోజు తోపాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లిగా వారికి తెలంగాణ రాష్ట్రం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నీమా నాయక్,షరీఫ్,ఎంపిటీసీ ల ఫోరం అధ్యక్షులు మీసాల ఉపేందర్,మహిళా కాంగ్రెస్ జ్యోతి,బీసీ సెల్ నాగయ్య,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఐటీ సెల్ శేషు, తండా అధ్యక్షుడు శోభన్,మండల కార్యదర్శి మధు నాయక్ నాయకులు సుబ్బు గౌడ్, టైలర్ బాలసైదా,రాము,చరణ్,ఎస్ కే సైదులు,రాణి,ఉమా,దావీద్ ప్రేమ్ కుమార్, రమేష్ సీతయ్య,వీరారెడ్డి,సైదులు మల్లేష్,వై శ్రీనివాస్ సాంబయ్య,ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం నిర్ణయాలు తెలంగాణ అస్తిత్వానికే దెబ్బ

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:



సిఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు తెలంగాణ అస్తిత్వానికే మాయని మచ్చలా తయార వుతున్నాయని హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు.మండలంలోని అంజలీపురంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తెలంగాణ అస్తిత్వానికే మాయని మచ్చ తెచ్చారని అన్నారు.విగ్రహాల ను మార్చడం కాదని ప్రజా అనుకూల విధానాలను అవలంభించాలని అన్నారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి గా మార్చారని మండి పడ్డారు.మేధావులు,ఉద్యమకారులతో చర్చించాకే విగ్రహ రూపకల్పనపై నాటి సిఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు.ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా నాటి విగ్రహం ఉన్నదని,కానీ కుట్రపూరితంగా ఇప్పుడు విగ్రహాన్ని మార్చారని అన్నారు.ఎన్నికల వాగ్దానాలను పక్కనపెట్టి వివాదాస్పద నిర్ణయాలను రేవంత్ రెడ్డి తీసుకుంటున్నారని అన్నారు.ప్రతిపక్ష పార్టీల భావప్రకటనా స్వేచ్చను హరిస్తున్నారని ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం దంటిక ఐలయ్య-రజిత, వందనపు చంద్రశేఖర్-పద్మ, వెంకటేష్‌కుమార్, సిందుజల కుమారుడు రిషన్‌కుమార్ జన్మదినం సందర్భంగా, మద్ది లక్ష్మారెడ్డి, సము ద్రాల శేఖర్-పల్లవిల కుమారడు సరిణ్, అద్వియ కుటుంబ సభ్యులు సంయుక్తంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేప అనిల్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్ తదితరులున్నారు.

బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా సోమవారం పల్లె సీతారాంరెడ్డి-సునంద దంపతుల కుమారులు పల్లె నివాంత్‌రెడ్డి, పోదిలి దుర్గా భావానీ, ఇనుమయిల్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

# రాయల్ యూత్ కమిటీ అధ్యక్షునిగా ఎండి.యూనిస్

*చౌటుప్పల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని బంగారిగడ్డ ప్రాంతానాకి చెందిన రాయల్ యూత్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎండి.యూనిస్, ఉపాధ్యక్షులుగా ఎస్‌డి.సమీర్, ఇమ్రాన్, కార్యదర్శిగా ఎండి.ఫరోద్దిన్, కోశాధికారిగా ఎస్.అలీమ్‌లు ఎన్నికయ్యారు. నూతన కమిటీని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, ఎండి.అబ్దుల్లా, ఎస్‌డి.చోటేబాబా, ఎండి.హన్నుబాయి, ఇబ్రహీం, కరీం, రషీద్, జమీర్, యూసుఫ్, జానీ, దస్తగిరి, ఇస్తామాయిల్, ఎండి.హసం, వి.సాయి, షాఫి, సమద్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**మాడుగులపల్లి డిసెంబర్ 09 ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రదాత, భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియ గాంధీ, జన్మదిన వేడుకలను డిసెంబర్ 9న సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మండలంలోని ప్రతి గ్రామం నుంచి కూడా కార్యకర్తలు సంతోషంగా వచ్చి ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగింది. అదేవిధంగా మన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రమాణ స్వీకారోత్సవం చేసి సంవత్సరమైన శుభ సమయమున అదేవిధంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జై వీర్‌రెడ్డి శాసనసభ్యులుగా ప్రమాణం స్వీకారం చేసి ఒక సంవత్సర కాలం అయినందున, మండలాన్ని పూర్తిగా మనం అభివృద్ధి వైపుకి తీసుకుపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను దృష్టిలో ఉంచుకొని, మండలంలోని మాడుగుల పల్లి నుండి ఆగామోత్కూర్ చిరుమర్తి మీదుగా ఎల్లమ్మ గూడెం, మామిడాల నుండి మరల నకిరేకల్ తిప్పర్తి రోడ్డుకి రోడ్ల విస్తరణ నూతన రోడ్డు నిర్మాణం, నకు సంబంధించి రూపాయలు 80 కోట్ల వ్యయంతో రోడ్లు నిర్మించడం జరిగింది.. అదేవిధంగా సుమారు 60 కోట్ల రూపాయలతో చిరుమర్తి పోరెడ్డి గూడెం పాములపాడు మీదుగా భీమారం సూర్యాపేట రోడ్డుకు కలపడం జరిగింది... అదేవిధంగా సల్కనూర్ మంగపురం తోపుచెర్ల మీదుగా కుక్కడం రోడ్డునకు ఆరు కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ జరిగింది.. అదేవిధంగా కన్నెకల్, ధర్మాపురం మీదుగా ముషంపల్లి రోడ్డు కూడా నిర్మించడం జరిగింది. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా నిర్మితమైన రూరల్ రోడ్స్ కింద బొమ్మకల్లు, సిత్యా తండకు మూడు కోట్ల 85 లక్షలతో ఒక రోడ్డు ఆగమో త్కూర్ పోరెడ్డి గూడెం నకు ఒక కోటి 85 లక్షలతో ఒక రోడ్డు ఇందుగుల నుండి పలపరాజు గూడెంనకు సుమారు 70 లక్షలు తోటి ఒక రోడ్డు ఇవిగాక ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి సుమారుగా 3 కోట్ల రూపాయల నిధులు గ్రామాలలో సిసి రోడ్లు మరియు డ్రేన్స్ అదేవిధంగా నూతన గ్రామపంచాయతీ భవనం నూతన అంగన్వాడీ భవనాల కోసంకూడా



నిధులు రావటం జరిగింది.. ఇది గాక రైతు రుణమాఫీలు సంబంధించి ప్రతి గ్రామంలో 80 శాతం మంది రైతులకు ఇప్పుడు పూర్తిగా రుణమాఫీ చేయడం జరిగింది మిగిలిన రైతులని కూడా మేము పర్సనల్గా సంప్రదించి వారి యొక్క రుణమాఫీ అయ్యే విధంగా మేము చొరవ తీసుకొని పనిచేసే రుణమాఫీ చేపిస్తాం.. ఇది గాక గత ప్రభుత్వం హాయంలో పూడికల తోటి కంపచెట్ల తోటి కోరిక పైన వరద కాలువ మరియు డి పార్టీ కాలువలను కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇప్పుడు శుభ్రం చేసి ఇట్టి వర్ధకాలువ తోటి డిపార్టీ కాలువలతోటి సుమారుగా 15 చర్ల నింపడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పుల్లెంల నర్సింహా, రామ చంద్ర రెడ్డి, బట్టు మాధవ రెడ్డి, చింత కాయల సతీష్, శ్రీనివాస్ రెడ్డి,మంగా యాదయ్య, తోట సత్తి రెడ్డి, జిల్లా రేణుక, మల్లయ్య, సైదులు, నాగ చారి, కొండయ్య, ఎల్లయ్య, ఉపేందర్ రెడ్డి, సత్యం, సైదిరెడ్డి, మంత్రాల వెంకట్ రెడ్డి, కట్టా వెంకట్ రెడ్డి, పింగల్ రెడ్డి, మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు వచ్చి ఈ కార్యక్రమం ను విజయవంతం చేసినట్లు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# గుట్టలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, టౌన్ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్ గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్ కలకుంట్ల బాల నరసయ్య గౌడ్, సుడుగు జీవన్ రెడ్డి సుడిగు శ్రీనివాస్ రెడ్డి,కలకుంట్ల భాల్నార్సయ్య, బూడిద భాస్కర్ సోషల్, మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్, బరిగే రామచందర్, గౌలికర్ రాజేష్, పల్లె పార్టీ మహేష్ పల్లెపాటి శ్రీను, బలరాం, ములుగు నరసింహ, సంజీవ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :*



మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అనంతరం పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, కొట్టం కరుణాకర్ రెడ్డి, కుక్క దానయ్య, మోటే రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్, గునీగంటి వెంకటేష్ గౌడ్, కుక్క కుమార్,జినుకల జై సూర్య , కర్నాటి గణేష్, వర్కాల భానుచందర్ గౌడ్, చేరాల సుధీర్, జింకల కుమార్ తదితరులు. పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, 60 సంవత్సరాల పోరాటాన్ని గుర్తు పెట్టుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఆత్మ గౌరవాన్ని గుండెల్లో పెట్టుకొని తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, సీనియర్ నాయకులు ఎలగల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రామగుని వెంకటేష్, మాజీ సర్పంచ్ సోమెుల్ల వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్, సేవాదళ్ అధ్యక్షుడు పాముల రాజు, ఆలేరు ఎంఎస్ యు ఐ ప్రెసిడెంట్ నిఖిల్ గౌడ్, ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ వల్లపు రమేష్,మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఉప సర్పంచ్ సముద్రాల వెంకటేష్,నాయకులు ధనవత్ సురేందర్ నాయక్,బాలు యాదవ్,శ్రీను నాయక్,బాబు,నరేష్,కారణకర్ రెడ్డి,తిరుపతి,జగదీష్,చాడ కర్ణాకర్ రెడ్డి జీవన్,తదితరులు పాల్గొన్నారు

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*రాజాపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. సోమవారం రాజాపేట మండల కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర రాజపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ కన్నకళలు నెరవేర్చేందుకు సోనియా గాంధీ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సీట్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, సిల్వేరు బాల రాజు గౌడ్ నెమిల కేదారి గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్, మండల నాయకులు పాండవుల బసవరాజు గౌడ్, ముదిరాజు సంఘం మండల శాఖ అధ్యక్షులు తిరుపతి, చిమ్మి సత్యనారాయణ, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, రేగు సిద్ధులు, వైరాగ్యం చంద్రశేఖర్, నాగపురి భాస్కర్, గౌర భక్కయ్య, మహిళా మండల అధ్యక్షురాలు నాగారం రేణుక, విజయలక్ష్మి బాయి, ఉమా, విజయలక్ష్మి, జెల్ల బిక్షపతి, రంగ పాండు, రామ్ రెడ్డి, సిద్ధులు,నమిల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని సుధాకర్ గౌడ్, సుధాకర్, తిరుపతి, రంగ నరేష్, పొట్ట బత్తిని వెంకటేశం, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్ భాస్కర్, సిరిపంగ కరుణాకర్, ప్రశాంత్, అంకతి రమేష్, శ్రీను, కొత్తజాల తాజా మాజీ ఉపసర్పంచి పండరి, నరిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ భూదాత వేదిరే రామచంద్రారెడ్డి వర్ధంతి వేడుకలు

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

ప్రథమ భూదాత వేదిరే రామచంద్రారెడ్డి వర్ధంతి వేడుకలు మున్సిపల్ కేంద్రంలో టూరిజం పార్క్ లోని వినోబా బావే వేదిరే రామచంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోటే రజిత రాజు, కొయ్యడ నరసింహ గౌడ్, వేశాల మురళి, భారత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

